18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 3 నవంబర్ 2024 | పేజీలు 11

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శనివారం కార్తీక మాసం సందర్భంగా లక్ష కుంకుమార్చన బిల్వార్చన కార్యక్రమాలు దేవస్థానం సహస్ర నామ లింగం సన్నిధానంలో దేవస్థానం వేదపండితులు, అధికారులు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. అనంతరం స్వామి అమ్మ వార్ల అంతరాలయంలో కార్తీక మాసం చివరి వరకు ప్రతిరోజు వేద పండితులుచే లక్ష బిల్వార్చన కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈఓ ఎన్ఆర్.కృష్ణారెడ్డి, ఏఈఓ లోకేష్ రెడ్డి, టెంపుల్ సూపరెంటెంట్ అండ్ సిఎస్ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లాలో రూ.6.72 కోట్లతో
## రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం రహదారి ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా జిల్లాలోని రహదారులను గుంతల రహిత రహదారుల సాధన కార్యక్రమం చేపట్టిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చిత్తూరు పట్టణంలోని ఎఫ్‌సిఐ గోడౌన్ వద్ద గల స్టేట్ హైవే బిటి రోడ్డుపై గల గుంతలను మరమ్మత్తు చేసే కార్యక్రమాన్ని చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్మోహన్, మేయర్ అముదలతో కలసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్అండ్‌బి పరిధిలో గల రోడ్ల మరమ్మత్తుకు చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా రూ. 6.72 కోట్లతో 482 కి.మీల బిటి రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి రూ. 19లక్షలతో మంజూరైన 12.5 కి.మీల రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, చిత్తూరు ఎంఎల్ఏ, మేయర్ మరమ్మత్తుకు గురైన బిటి రోడ్డుపై తారు, కంకర వేశారు. చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోడ్డు ప్రమాదాలను నివారించడానికి చర్యలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా చిత్తూరు నియోజకవర్గ పరిధిలో గల రహదారులలో మరమ్మత్తు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కటారి హేమలత, ఆర్ అండ్ బి ఇఇ శ్రీనివాసులు, డిఇ నాగమల్లయ్య, సంబంధిత అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### చిరువ్యాపారులను చిదిమేస్తున్న
## మైనింగ్ అధికారులు

**నాడు... నేడు వారికే అండ**



**అధికారం లేదు... ప్రతిపక్షం లేదు ఎపుడైనా చక్రం తిప్పుతున్నది అధికారులే... ఆ అధికారి పోతే వచ్చే అధికారి అంతకు మించి అన్నట్లు అక్రమార్కులకు అంట కాగుతూ తమ పని తాము చేసుకు పోతుండడంతో వారికి అడ్డే లేకుంది.**

**గూడూరు, మేజర్‌న్యూస్:**
గూడూరు డివిజన్ పరిధిలో విస్తారంగా లభించే ఖనిజ సంపద క్రయ విక్రయాల్లో అధికారుల మాయాజాలంతో ప్రభుత్వం భారీ మొత్తంలో నష్ట పోతోంది. ప్రభుత్వం మారినప్పటి నుంచి ఇప్పటికీ వ్యవస్థ ఒక కొలిక్కి రాకపోవడంతో చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రభుత్వంలో కళ్లకు గంతలు కట్టుకున్న అధికారులు ప్రభుత్వం మారినా తమ తీరు మారదన్నట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. నాలుగు నెలలుగా ప్రభుత్వం మైనింగ్ కార్యకలాపాలపై ఒక నిర్దిష్ట విధానం తీసుకు రాలేక పోవడంలో అధికారుల నిర్లక్ష్యమే కారణమన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ ప్రభుత్వంలో అక్రమ మైనింగ్‌కు కొమ్ముకాసిన అధికారులు ప్రస్తుతం ఆ అక్రమార్కులను కాపాడే ప్రయత్నంలోనే ఉన్నట్లు తెలుస్తోంది. కళ్లెదుట వేలకోట్ల రూపాయలు మైనింగ్ అక్రమాలు జరిగాయంటూ నివేదికలు ఇస్తున్నా ఆ అక్రమాలకు పాల్పడిన సంస్థలు, వ్యక్తుల జోలికి వెళ్లే సాహసం చేయక పోవడం విశేషం. అదిగో పులి ఇదుగో మేక చందాన అక్రమార్కుల భరతం పడతామంటూనే చిరు

మిగతా 2లో

### అభివృద్ధికి సూచికలుగా
## గుంతల రహిత రహదారుల ఏర్పాటుకు శ్రీకారం

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధికి సూచికలుగా గుంతల రహిత రహదారులను ఏర్పాటు చేసేందుకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌లు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. పాకాల మండలం ఇ-పాలగుట్ట పల్లి పంచాయతీ, శేషాపురం నుంచి గుంతల రహిత రహదారుల కార్యక్రమంను భూమిపూజ చేసి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని శనివారం ప్రారంభించారు. శేషాపురంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు ఎమ్మెల్యే పులివర్తి నాని ఘన స్వాగతం పలికారు. సిక్కోలు -కల్లూరు ఘాట్ రోడ్డు నుండి శేషాపురం వరకు గుంతల రహిత రహదారుల పనులకు భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ సుమారు 6కిలో మీటర్లకుగాను రూ. 4.50లక్షలతో మరమ్మతులను చేపట్టనున్నట్లు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో మొదట ఫేస్‌లో 11గుంతల రహిత రహదారి పనులకు 87.63 కిలోమీటర్లుకు 89.40లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేపట్టనున్నట్లు వారు వివరించారు. చంద్రగిరి నియోజకవర్గంలో రోడ్ మరమ్మతులకు నిధులు సరిపోకపోవడంతో పనులు పూర్తి చేయటానికి ఆలస్యమవుతున్నదని, తొందరగా పనులు పూర్తి చేసేందుకు నిధులను విడుదల చేయాలని ఎమ్మెల్యే నాని కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. ముఖ్యంగా పాకాల మండలంలో ఏనుగుల బెడద ఎక్కువగాఉందని కలెక్టర్‌కి తెలిపారు. పలమనేరు అటవి ప్రాంతం నుంచి ఏనుగులు వలస రావడంతో అటవీ ప్రాంతం సమీపంలోని గ్రామాల పంట



మిగతా 2లో

### కపిలేశ్వరాలయంలో
## హోమ మహోత్సవాలు ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం గణపతి హోమంతో విశేషపూజ హోమ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు హోమ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. గణపతి హోమం చేయడం వల్ల జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగుతాయని అర్చకులు తెలిపారు. ఉదయం పంచమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, విభూదితో విశేషంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం గణపతిపూజ, పుణ్యాహవచనం, వాస్తుపూజ, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, గణపతి హోమం, లఘుపూర్ణాహుతి నిర్వహించనున్నారు. నవంబరు 3, 4వ తేదీలలో కూడా గణపతి హోమం జరుగనుంది.



**నవంబరు 5వ తేదీ నుంచి శ్రీ సుబ్రమణ్యస్వామివారి హోమం...** నవంబరు 5 నుండి 7వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్య స్వామివారి హోమం మూడు రోజుల పాటు ఘనంగా జరుగనుంది. నవంబరు 7న సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సుబ్రమణ్యస్వామివారి కల్యాణం నిర్వహిస్తారు. అదేవిధంగా నవంబరు 8న శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హోమం, నవంబరు 9న శ్రీ నవగ్రహ హోమం జరుగనున్నాయి. నవంబరు 10నుంచి 18వరకు కామాక్షి అమ్మవారి

మిగతా 8లో

## అభివృద్ధికి సూచికలుగా
# గుంతల రహిత రహదారుల ఏర్పాటుకు శ్రీకారం

(మొదటిపేజీ తరువాయి)



పొలాలను ధ్వంసం చేస్తున్నాయని, వాటి వలన తీవ్ర-నష్టం వాటిల్లుతుందని ఎంయల్ఏ చెప్పారు. నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందేలా చూడాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు. మారుమూల గ్రామమైన శేషాపురంలో సెల్‌టవర్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఏనుగుల బీభత్సంలో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందేలా చూస్తామని, సెల్ టవర్ సంబంధించిన ప్రతినిధులతో మాట్లాడి సెల్ టవర్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యేకు కలెక్టర్ హామీ ఇచ్చారు. దామలచెరువు-కొమ్మిరెడ్డిగారి పల్లి వరకు రోడ్డు పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంభందించిన అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కన్నా చంద్రగిరి నియోజక వర్గానికి నిధులు ఎక్కువగా మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేరుశెనగలో క్షేత్ర దినోత్సవం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాస్ కే.వి.కే, కరకంబాడి వారు జాతీయ ఆహార భద్రతా మిషన్ వారి సహకారంతో నూనె గింజలలో సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శనా క్షేత్రాలలో భాగంగా కార్వేటినగరం మండలం ఆర్.కే.వి.బి పేట, రాజుల కండ్రిగ, కేశవకుప్పం గ్రామాలలో నిర్వహించిన వేరుశెనగ ప్రదర్శనా క్షేత్రాలలో ఈరోజు క్షేత్ర దినోత్సవం నిర్వహించినట్లు కే.వి.కే హెడ్ డా. ఎస్.శ్రీనివాసులు, శాస్త్రవేత్తలు దివ్య, రాము కుమార్‌లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా డా. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రదర్శన క్షేత్రంలో భాగంగా అందించిన విశిష్ట మరియు ట్యాగ్ 73వేరుశనగ వేరుశెనగలో వచ్చే ప్రధాన పురుగులు, తెగుళ్లు తట్టుకొని, హెక్టారుకు ఖరీఫ్‌లో 20 నుండి 25, రబీలో 35 నుండి 40 క్వింటాళ్ల వరకు మంచి దిగుబడి ఇస్తుందన్నారు. రైతులు ఇటువంటి మంచి రకాలను తరువాత పంటకు విత్తనంగా వాడుకొని అదేవిధంగా గ్రామంలోని తోటి రైతులకు కూడా అందించే స్థాయికి ఎదగాలని సూచించి గ్రామంలోని ఇతర రైతుల వేరుసెనగ పంట క్షేత్రాలను సందర్శించారు. కార్యక్రమ అనంతరం గ్రామాలలో వివిధ పంట క్షేత్రాలు సందర్శించి గుర్తించిన సమస్యలకు తగు నివారణ చర్యలు సూచించారు. కార్యక్రమంలో కే.వి.కే హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు, కే.వి.కే శాస్త్రవేత్తలు డా.వి.దివ్య, శ్రీ రాము కుమార్, రైతులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలో చైన్ స్నాచింగ్

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని గడ్డంవారిపల్లి రోడ్డులో గల బైసాని కళ్యాణ



మండపంపక్కనే ఇంటిముందు నిల్చొని ఉన్న కే.రాజమ్మ పక్కనే ఒకరు బండిపైన ఇంకొక్కరు ద్విచక్రవాహనం దిగి అంగడి వాళ్ళను అడుగుతూ రాజమ్మను ఏమార్చి ఆమె మెడలో గల సుమారు 32గ్రాముల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారు. వెంటనే రాజమ్మ కేకలు వేయగా ఇంట్లోని తన కుటుంబ సభ్యులు వచ్చేసరికి దుండగులు వారు వచ్చిన ద్విచక్ర వాహనంలో గడ్డంవారిపల్లి వైపు పారిపోయారు. వెంటనే కుటుంబ సభ్యులు ద్విచక్రవాహనంతో వెంబడించారు. అయినా లాభం లేదు. వెంటనే చౌడేపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంబించి సంఘటన జరిగిన పరిసర ప్రాంతాలలో సి.సి పుటేజిలను పరిశీలిస్తున్నారు.

## దీపం-2 పథకం పేద మహిళలకు వరం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మహిళల అభ్యున్నతికి, సాధికారతకు కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం అని పేదల సమస్యలు అర్థం చేసుకున్న మన కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయాలని నిరంతరం కృషి చేస్తున్నారని దీపం-2 పథకం అమలు ద్వారా పేద మహిళలకు భరోసా కల్పించేలా సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని పేద కుటుంబాల్లో దీపావళి కాంతులు విరజిమ్మేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక పథకాన్ని అమలు చేసిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య



పేర్కొన్నారు.పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందనిన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్‌డీఏ కూటమి అండగా నిలుస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పేదరికంలేని రాష్ట్రం గా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. మహిళల శక్తిని మహాశక్తిగా చేయాలని, పేదవారిని సంపన్నులుగా చూడాలనే దృఢ సంకల్పంతో ఇటీవల ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అధికారం చేపట్ట గానే ఒక్కో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఏడాదికి 3 సిలిండర్లు పథకం అమలులోకి వచ్చిందని, ప్రతి 4 నెలలకు ఒకసారి ఉచిత సిలిండర్ పొందవచ్చన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# చిరు వ్యాపారులను చిదిమేస్తున్న మైనింగ్ అధికారులు

(మొదటిపేజీ తరువాయి)



వ్యాపారులను చిదిమేస్తున్న మైనింగ్ అధికారుల శైలిపై విమర్శలు వస్తున్నాయి. డివిజన్‌లో విస్తారంగా లభించే సిలికా ఖనిజం, క్వార్ట్జ్, ఫల్స్‌పర్ ఖనిజాల క్రయ విక్రయాలకు పదుల సంఖ్యలో చిరు వ్యాపారులు ఎండిఎల్ (మైన్ డీలర్ లైసెన్స్) తీసుకుని వ్యాపారం చేస్తుంటారు. గనుల యజమానుల నుంచి ముడి ఖనిజం కొనుగోలు చేసి వీరు యర్డులకు తరలించి అక్కడ ప్రాసెసింగ్ చేసి పరిశ్రమలకు విక్రయిస్తుంటారు. ఈ ఎండిఎల్‌లు పొందిన వ్యాపారులు చిన్న తరహా నుంచి ఒక స్థాయి వరకు వ్యాపారాలు సాగిస్తుంటారు. అయితే గత ఐదు సంవత్సరాలు నుంచి మైనింగ్ వ్యాపారం కొందరి కనుసన్నల్లోనే ఉండడం అధికారులు వారికి అంట కాగడం తెల్సిందే. ఆ సమయంలో కళ్లకు గంతలు కట్టుకున్న అధికారులు ఇపుడు ఒక్కసారిగా ఏదో ఉపద్రవం వచ్చి పడి పోయినట్లు అంతా సచ్చీరులు అయి పోయినట్లు నాటకాలు చూస్తుంటే సభ్య సమాజం సిగ్గుతో తలతదించుకోవాల్సిందే. అడ్డగోలు తవ్వకాలు జరిపి లక్షలాది టన్నుల ఖనిజ సంపదను దోచుకున్న అక్రమార్కులను వదిలేసి ఆ వ్యాపారలు వద్ద ముడి ఖనిజం కొనుగోలు చేసి యార్డుల్లో నిల్వ ఉంచుకుని వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులను మైనింగ్ అధికారులు అడ్డగోలు నిబంధనలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వం అక్రమాలను నిగ్గు తేల్చే క్రమంలో వ్యాపారుల యార్డులు, లీజుదారుల యార్డులు తనిఖీలకు ఆదేశించింది. ఇదే అదునుగా మైనింగ్ అధికారులు పెద్ద సంస్థలకు కొమ్ము కాస్తూ చిరు వ్యాపారులపై తమ ప్రతాపం చూపుతున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. లెక్కలకు కూడ కొత్త బాష్యం చెపుతున్న మైనింగ్ అధికారులను చూసి విస్తుపోతున్నారు. ఏ ప్రాతిపదిక అక్రమాలు నిర్ధారిస్తున్నారో కూడ వ్యాపారులకు చెప్పకుండా జరిమానాలు వేస్తున్నట్లు వాపోతున్నారు. ప్రభుత్వం ఆదేశించిన విధంగా చిన్న, మధ్య, పెద్ద వ్యాపారస్తుల యార్డులు తనిఖీ సమయంలో మైనింగ్ అధికారులు విస్తుపోయే నిజాలు దాస్తున్నారు. లక్షలాది టన్నులు అక్రమ నిల్వలు ఉన్న సంస్థలకు కోట్లలో జరిమానాలు విధించాల్సిన చోట లక్షల్లో జరిమానాలు విధిస్తూ పది ఇరవై టన్నులు ఉన్న చిన్న వ్యాపారస్తులకు మాత్రం వేలల్లో జరిమానాలు పోయి లక్షలాది రూపాయలు విధిస్తూ వ్యాపారుల నడ్డి విరుస్తున్నారు. యార్డుల్లో కొలతల సమయంలోనూ యూనిట్‌కు 2.8 క్యూబిక్ మీటర్‌ల పరిమాణం అయితే యూనిట్ నాలుగు క్యూబిక్ మీటర్లు లెక్కన లెక్కలు వేస్తూ ఉన్న ముడి ఖనిజ పరిమాణం కన్నా అధికంగా ఉందంటూ భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తున్నారు. సిలికా ముడి ఖనిజాన్ని లీజుదారుల నుంచి కొనుగోలు, రవాణ సమయంలోనే కొంత నష్టం ఉంటుందని అదే విధంగా యార్డుల్లో నిల్వ సమయంలోనూ గాలికి కొట్టుకు పోయేది ఇతరత్రా నష్టం కలుపుకుంటే కనీసం 5 నుంచి 10 శాతం వరకు నష్టం ఉంటుందని చిరు వ్యాపారులు పేర్కొంటున్నారు. అయితే అధికారులు కాకి లెక్కలు వేస్తూ ఉన్న పరిమాణంలోనే ఉండాల్సిన దానికన్నా ఎక్కువ ఉందని లక్షలాది రూపాయలు జరిమానాలు విధిస్తుంటే వ్యాపారులు గుడ్లు తేలేస్తున్నారు. కొందరు చిరు వ్యాపారులు ఈ జరిమానాలు భరించలేక అసలు వ్యాపారాలనే వదిలేస్తున్నారు. అదే సమయంలో గనుల లీజుదారులు, ఖనిజ శుద్ధి పరిశ్రమలు నిర్వహిస్తున్న వ్యాపారుల నుంచి పెద్ద పెద్ద మొత్తాల్లో వెనకేసుకోవడానికి అలవాటు పడిన అధికారులు వారికి నామ మాత్రపు జరిమానాలు విధిస్తూనారని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గనుల లీజుదారులు, ఖనిజ శుద్ధి పరిశ్రమ(వాషింగ్ ప్లాంట్)లు నామా మాత్రమైన కార్మికులతో పనులు చేస్తుంటారు ఇదే సమయంలో యార్డుల్లో ప్రతి రోజు పదుల సంఖ్యలో కార్మికులు పని చేస్తూ ఉపాధి పొందుతుంటారు. పెద్ద పరిశ్రమలు నాలుగైదు ఉంటే దాదాపు వంద వరకు ఉన్న యార్డుల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ వందలాది మంది గ్రామీణులకు ఉపాధి కల్పిస్తుంటాయి. మైనింగ్ అధికారులు నిర్వాహంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకుని చిరు వ్యాపారులను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధికి పనిచేద్దాం

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పార్టీలకు అతీతంగా పాకాల మండలాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం కలిసి పని చేద్దామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపునిచ్చారు. పాకాల మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ లోకనాథం అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే నానికి అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా కార్యదర్శులను, అధికారులను పరిచయం చేసుకున్నారు. పారిశుద్ధ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. మండలంలో తాగునీటికి, వైద్యానికి ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అవసరమగు నిధుల కోసం నివేదికలు తయారుచేసి తనకు అంది ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వ పాలనలో దురాక్రమణకు గురైన ప్రభుత్వ భూముల వివరాలను తనకు అందించాలన్నారు. గతంలో ఎన్నో అవినీతి అక్రమణలు చోటుచేసుకున్నాయని వాటికి కొంతమంది అధికారులు కూడా ప్రోత్సహించారని ఆ విషయాలను కూడా పరిశీలించనున్నట్లు చెప్పారు. పాకాల మండలం లో డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలకుండా చూడాలని అధికారులను కోరారు. ప్రభుత్వం అందిస్తున్న రైతులను అందరికీ వివరించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. గుంతల రహిత రహదారి ఏర్పాటుకు పాకాల మండలం నుంచి శ్రీకారం చుట్టామన్నారు. దీని ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలియజేశారు. మండలంలో విద్యుత్ శాఖ అధికారులు 79 ట్రాన్స్ ఫార్మలకు గాను 1మాత్రమే పెట్టడం జరిగిందని, మిగిలిన వాటిని కూడా త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. ఇ-పాలగుట్టపల్లి గ్రామంలో విద్యుత్ సమస్య వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఆ సమస్యను సత్వరమే పరిష్కరించేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పలువురు అధికారులు సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు అవటం ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది. దీంతో మండల సర్వసభ సమావేశానికి గైర్హాజరు అయిన వారికి మేమో జారీ చేయాలని, జాబితాను కలెక్టర్‌కు పంపాలని ఎంపిడిఓకు అదేశాలు జారీ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం పాలన ప్రారంభించినాక 939 ఇంటి పట్టాలు మంజూరు చేసిందని,ఇంకనూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలి అని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో బినామీ పేర్లతో ఇంటిపట్టాలను పొందిన అనర్హులను గుర్తించాలని అధికారులకు తెలిపారు. తన సొంత మండలమైన పాకాల అభివృద్ధికి తన సొంత నిధులు ఖర్చు పెట్టనున్నట్లు ఎమ్మెల్యే నాని ప్రకటించారు. దీపం-2 పథకం ద్వారా పాకాల మండలానికి 16,000 మంది లబ్ధిదారులకు ఉచితంగా సిలిండర్లు అందించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుదేనని నాని చెప్పారు. పింఛన్ల విషయంలో ఎవ్వరూ అపోహలు నమ్మవద్దన్నారు. మండలంలో మహిళలకు కుట్టుమిషను ద్వారా ఉపాధి కల్పిస్తామన్నరు. పాకాల రైల్వే స్టేషన్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధశాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.



## హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని కడివేడు గ్రామంలో ఎర్రిపాక వెంకటేష్ అనే యువకుడిని హత్య చేసిన ముద్దాయిలను చిల్లకూరు పోలీసులు అరెస్టు చేశారు. మృతుడు ఎర్రిపాక వెంకటేష్‌కి, హత్య చేసిన ముద్దాయిలకి గతంలో పాత కక్షల నేపథ్యంలో హత్య చేసినట్లు ముద్దాయిలు ఒప్పుకున్నట్లు గూడూరు డిఎస్పీ రమణకుమార్ తెలియజేశారు.



## తెదేపా నేత వెదనపర్తి పరందామరెడ్డి మృతి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని మొలకలపూడికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెదనపర్తి పరందామరెడ్డి శనివారం ఉదయం చెన్నైలో మృతి చెందారు. స్థానికుల కథనం మేరకు గత కొంత కాలంగా పరంధామరెడ్డి చెన్నైలో ఉంటూ చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం మృతి చెందారు. ఈరోజు ఆదివారం ఉదయం 9గంటలకు మొలకలపూడిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు. పరంధామరెడ్డి తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు, చిట్టమూరు పిఎసిఎస్ మాజీ చైర్మన్ వెదనపర్తి  రాజగోపాల్ రెడ్డికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు ఆయన మృతికి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.



## గిరిని సన్మానించిన కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు మండలం వాణిజ్య విభాగం మండల అధ్యక్షులు గిరినాయుడు జన్మదిన సందర్భంగా వారి నివాసంలో టీడీపీ పార్లమెంట్ చిత్తూరు కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ కేక్ కట్ చేసి శాలువ, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆయన తెలుగుదేశం పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మంజునాథ్, అను, చిత్తూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి కంద స్వామి, సహాదేవ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఉచిత సిలిండర్లు పంపిణీ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలంలో ఉచిత గ్యాస్ సిలిండర్‌లను శ్రీకాళహస్తి మండలం ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెంచయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ.. ఐదు మంది గాయాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గొల్లపల్లి బస్‌స్టాప్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఐదుమంది గాయపడిన సంఘటన చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే మద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు(19) తండ్రి పేరు  వెంకటరమణ, ఆదిలక్ష్మి (25) భర్త పేరు వెంకటరమణ అంకిత్(5) హర్షిత(3)లు పుంగనూరుకు ద్విచక్ర వాహనంలో వస్తుండగా పుంగనూరు నుండి ద్విచక్ర వాహనంలో వెళ్తున్న పుదిపట్ల బాబు వాహనం ఢీకొనడం జరిగింది. 108లో పుంగునూరులోని ప్రభుత్వ  ఆసుపత్రికి తరలించారు జరిగింది పుదీపట్లబాబు రెడ్డి మెరుగైన వైద్యం కోసం మదనపల్లి  ఆస్పత్రికి  వెళ్లారు.



## మహిళ యూనివర్సిటీ కార్యక్రమాలపై వార్తలేఖ విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ నెట్వర్కింగ్ ఫెసిలిటీ పేరుతో యూనివర్సిటీలో జరిగే టీచింగ్, రీచర్చ్ తదితర కార్యక్రమాల గురించి వార్తా పత్రికలలో వచ్చే వార్తను సేకరించి వాటి మీద విశ్లేషణాత్మకమైన వ్యాసంతో పాటు నెలవారి వార్తలేఖను శనివారం విడుదల చేశారు. ఉపకులపతి, ప్రొఫెసర్ ఉమా మాట్లాడుతూ వార్తాపత్రికలలో యూనివర్సిటీ గురించి వచ్చే వార్తలు, యూనివర్సిటీ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయుటకు వార్తలేఖ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రింట్ మీడియా సహకారం యూనివర్సిటీకి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రిజిస్టర్ డాక్టర్ గీత వాణి, సిఎన్ఎఫ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిఎన్ నీలిమ, డాక్టర్ సుమన, సిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.




## అక్రమ మద్యం పట్టివేత

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి ఊరందూరు రైల్వే గేట్ వద్ద, బెల్ట్ షాప్‌లు కోసం జరిగిన దాడిలో గిరి బాబు అనే వ్యక్తి మద్యం బాటిల్లు అమ్ముతుండగా శ్రీకాళహస్తి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగింది. అతని వద్ద నుండి 20మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని శ్రీకాళహస్తి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ లావణ్య తెలిపారు.



## రహదారుల మరమ్మతులకు శంఖుస్థాపన : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం చేపట్టిన మిషన్ పాటోల్ ఫ్రీ ఏపీ కార్యక్రమంలో భాగంగా రూ. 5.28కోట్లతో నియోజకవర్గంలో రోడ్ల మరమ్మత్తులకు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ శంఖుస్థాపన చేశారు. శనివారం ఉదయం గూడూరు– రాజంపేట రహదారిపై గుంతలు పూడ్చేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన పనులను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతప్రభుత్వంలో అభివృద్ధి మరిచి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్లు ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలలోనే రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి వర్యులు  ప్రారంభించారన్నారు. గతంలో ఇచ్చిన హామీల ప్రకారమే మాట మీద నిలబడి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగానే ఇపుడు రాష్ట్రంలో గుంతలమయంగా ఉన్న రోడ్లను పూడ్చే కార్యక్రమంను పండుగల లోపుల పూర్తయ్యేలా చేయమని ముఖ్యమంత్రి అధికారులను పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గతంలో ఇక్కడే మేము కూడా ఇదే రోడ్లపై నిరసనలు తెలిపామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మా నాయకుని దృష్టికి రోడ్ల దుస్థితి తీసుకెళ్తే వెంటనే మంజూరు చేయించారన్నారు. నియోజకవర్గంలో 5 కోట్ల 28 లక్షల రూపాయులతో గుంతల మయంగా ఉన్న రోడ్లను పూడ్చే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు భాస్కర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రావణి, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## వేసే ప్రతి అడుగు ఎన్టీఆర్ కోసం

### ఎన్టీఆర్ కోసం 750కి.మీలు అభిమానులు పాదయాత్ర

**కుప్పం, మేజర్‌న్యూస్:** టాలీవుడ్ హీరో, గ్లోబల్ స్టార్ అంటే తమకు ప్రాణమని, ఆయనకు పిచ్చి అభిమానులమని అతన్ని కలవడానికి కుప్పం నుండీ హైదారాబాద్ ఎన్టీఆర్ ఇంటికి పాదయాత్రను "వేసే ప్రతి అడుగు ఎన్టీఆర్ కోసం"అంటూ శివ, హరి, లక్ష్మీపతి, కదిరప్పలు కుప్పం నుండీ పాదయాత్ర ను మొదలుపెట్టారు.  పట్టనంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు శివ రాయల్ ప్రత్యేక పూజలు చేసి పాద యాత్రలో వాళ్లకు కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేసి ఈ పాదయాత్రను ప్రారంభం చేసారు. వారు మాట్లాడుతూ హీరో అంటే తమకు ప్రాణమని, తనకోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని సినిమాలలో బిజీ బిజీగా ఉంటూ కొత్త కొత్త ఆలోచనలతో నూతన రికార్డులను క్రియేట్ చేస్తూ గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన ఎన్టీఆర్ గత కొన్ని సంవ్సరాలగా అభిమానులకు దూరంగా ఉన్నారని అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. హీరోని కలవడానికి, అతన్ని చూడటానికి, మాట్లాడటానికి తన ఇంటికి దాదాపు 750 కిలోమీటర్లు 15 రోజులు పాద యాత్ర ద్వారా నడుచుకొని ఎన్టీఆర్ ఇంటికి చేరుకొంటామని కచ్చితంగా ఎన్టీఆర్‌ను కలసి వస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు శివ రాయల్, రామచంద్ర (వేడి), సంపత్ నాయుడు, తిమ్మరాజు, వడివేలు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్ జిల్లాల బాడీ బిల్డింగ్ పోటీల పోస్టర్లు ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 1వ తేదీన తిరుపతిలో నిర్వహించనున్న అంతర్ జిల్లాల బాడీబిల్డింగ్ పోటీల పోస్టర్లను శనివారం జోష్ ప్రాపర్టీస్ కార్యాలయంలో గోల్డ్ ఇన్ ఇండియా బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వై.ప్రవీణ్, నేషనల్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ ప్యాట్రన్ ఎ.ఈశ్వరప్రకాష్ అవిష్కరించారు. వై.ప్రవీణ్ మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ మెన్ ఫిజిక్‌తో కూడా విమెన్ ఫిజిక్ మెన్ మోడలిగ్, విమెన్ మోడలింగ్ ఈవెంట్లను ఈ ఏడాది జరపడం సంతోషకరమన్నారు. గోల్డెన్ ఇండియా ఫెడరేషన్ డైరెక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య జిల్లాల పోటీలను తిరుపతిలో డిసెంబర్ 1న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతితో పాటు మెడల్స్ అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 9505873777, 7013274433ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జి.హరి, బద్రి అరుణ్, కుమార్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే జైలుకే : తహసిల్దార్ హెచ్చరిక

**డక్కిలి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని డక్కిలి తహసిల్దార్ మోపూరు శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం ఆయన మండలంలోని వెలికల్లు గ్రామ సర్వే నెంబరు 249–22లో కొందరు అక్రమార్కులు ఎకంగా 18ఎకరాల ప్రభుత్వ మేత ఫోరంబోకు భూములను ఆక్రమించడంతో తహసిల్దార్ శ్రీనివాసులు తన సిబ్బందితో వెళ్లి అడ్డుకొన్నారు. భూ ఆక్రమణలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఆక్రమిత భూమిలోకి ఎవ్వరూ ప్రవేశించ రాదంటూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు ఆన్యాక్రాంతం కాకుండా తగుచర్యలు తీసుకొంటున్నట్లు తెలియజేశారు. భూ ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి రోజూ ఒక్కొ గ్రామంలో భూ ఆక్రమణలపై విచా రణ చేపట్టి ఆక్రమిత భూములను అక్రమార్కుల నుంచి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. మండలంలో ఎక్కడ ప్రభుత్వ భూములు ఆక్రమించినా తనకు సమాచారం ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామని చెప్పారు. నాగులపాడు దళిత వాడకు చెందిన కొందరు మేత ఫోరంబోకు భూములను ఆక్రమిస్తుంటే అడ్డుకోవడం జరిగిందన్నారు. అక్కడ ప్రభుత్వం భూములు హద్దులు ఏర్పాటు చేసి ట్రంచ్ ఏ ర్పాటు చేస్తామన్నారు. మండలంలో అనుక గ్రామాల్లో ప్రభుత్వ భూలు ఆక్రమిస్తున్నట్లు ఫిర్యాదలు అందుతున్నాయని చెప్పారు. వీటిపై విచా రణ చేపట్టి చర్యలు తీసుకొంటామని తెలిపారు. భూ అక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయరు రాజగోపాల్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



# బాల కార్మిక వ్యవస్థ నియంత్రనకు చర్యలు చేపట్టండి

## - జాయింట్ కలెక్టర్ విద్యాధరి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** బాల కార్మిక వ్యవస్థను నియంత్రించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బాల కార్మిక వ్యవస్థ కుసంబంధించిన జిల్లా టాస్కోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానంగా బాల కార్మికులు ఇతర ప్రాంతాల నుండి మైగ్రేట్ కావడం జరుగుతుందని,దాని తోపాటు హెూటల్స్, హాస్పిటల్స్‌లో బాల కార్మికులు ఉన్నట్లయితే గుర్తించాలని నగర ప్రాంతాలలో ట్రాఫిక్ ఉన్న చోట బాల కార్మికులు ఎక్కువగా కనిపించడం జరుగుతుందని, వారి తల్లిదండ్రులతో చర్చించి వారిని పాఠశాలలకు పంపే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీరు ఉండే ప్రాంతాలను గుర్తించి వారు విద్యను అభ్యసించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. దీనితోపాటు బాల్య వివాహాలు చేసుకున్న అమ్మాయిల్లో ఎక్కువ మెటర్నల్ డెత్ జరుగుతాయని ఈ అంశంపై క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో పనిచేసి బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. వివాహ వయసు రాకముందే వివాహం చేయడంతో వచ్చే ఆరోగ్య సమస్యలను వివరించాలని ప్రధానంగా కర్ణాటక సరిహద్దు గా గల పలమనేరు కుప్పం ప్రాంతాలలో ఈ సమస్యను అరికట్టేందుకు కృషి చేయాలి అన్నారు. పోలీస్ శాఖ సమ న్వయంతో సచివాలయాల్లో గల మహిళా పోలీసులుబాల్యవివాహాలు జరగకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ఏపీసి వెంకట రమణారెడ్డి, డిఎంఎంహెచ్ఓ డాక్టర్ ప్రభావతి దేవి, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాజ్యలక్ష్మి,జిల్లా కార్మిక శాఖ అధికారి ఓం కార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.







# భానుప్రకాష్‌రెడ్డికి బీజేపీ నేతల శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా నియమితులైన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డికి ఆ పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డిని వారి నివాసంలో బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. బిజెపి నాయకులు మల్లారపు రవి ప్రసాద్, జీవన్ రాయల్, టి సుబ్రమణ్యం రెడ్డి, సాయి ప్రసాద్, కొండే చెంగారెడ్డి, దేశ నాగేశ్వరరావు భాను ప్రకాశ్ రెడ్డిని సత్కరించిన వారిలో ఉన్నారు.

# మంత్రి నాదెండ్లకు ఘన స్వాగతం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఘన స్వాగతం లభించింది. రెండు రోజులు పర్యటన నిమిత్తం శనివారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్‌కు జనసేన పార్టీ పిఏసి సభ్యులు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పార్టీ నాయకులతో కలిసి పుష్పగుచ్ఛలు అందించి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరణి శివ కమార్, జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, సీనియర్ నాయకులు పోలకల మల్లికార్జున్, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# పట్టణంలో రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్డు మరమ్మత్తు పనులకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు మరమ్మతు పనులను సంక్రాతిలోపు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలనె ఉద్దేశంతో మరమ్మతు పనులకు రూ.700 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయడం. చంద్రబాబు నాయుడు విజన్‌కు సంకేతమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు జి విజయ్ కుమార్, చెంచయ్య నాయుడు, ప్రతాపరెడ్డి, నాగమల్లి దుర్గాప్రసాద్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. అధికారులు పాల్గొన్నారు.





# గుంతల రహిత రహదారులు ఎన్డీఏ ప్రభుత్వం లక్ష్యం..

## - ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** గుంతల రహిత రహదారులు ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రహదారుల గుంతలను పూడ్చే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. శనివారం మండల పరిధిలోని వసనాడు గ్రామ సమీపంలో గుంతల రహిత రహదారులు కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రూ. 861 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే కుప్పం నియోజకవర్గానికి మొదటి విడతలో 51 కిలోమీటర్ల రోడ్లకు రూ.





1.20 కోట్లతో నిధులు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రం తో పాటు కుప్పం నియోజకవర్గంలోని ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేలా రహదారులను తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలోని రహదారులన్నీ గుంతల మయంగా మారిందని, దాంతో ప్రయాణికులు ప్రమాదంలో మృతి చెందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన దీపం 2.0 దీపావళి కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మహిళలకు అందించారని, రానున్న రోజుల్లో ఎన్నికల హామీలన్నీ కచ్చితంగా ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం ,మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, టిటిడి బోర్డు మెంబర్ శాంతారామ్, టిడిపి కుప్పం మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్, జె.కె సంతోష్, ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ కమీషనర్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం శనీశ్వర అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం. శనివారం శని అభిషేకం వేద పండతులు. అర్చకులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. భక్తులు శనీశ్వరాభిషేకం సేవలో పాల్గొని శని గ్రహ దోషం నుంచి విముక్తి కల్పించాలని మొక్కులు చెల్లించారు. ఆలయంలో శనీశ్వర భగవాన్ మూలవిరాట్ వద్ద ఆలయ అర్చకులు. వేద పండితులు ఆధ్వర్యంలో కలశ స్థాపన పూజలు నిర్వహించి. వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నువ్వుల తైలంతో విశేష అభిషేకం జరిపి. ప్రధాన కలశ జలాలతో శాస్త్రయుక్తంగా అభికాలు నిర్వహించారు. తదుపరి స్వామివారికి విశేష అలంకారాలు చేసి ధూపదీప నైవేద్యాలు నివేదించి. హారతులు సమర్పించారు. భక్తులు శనీశ్వర భగవాన్ అభిషేకాన్ని తిలకించి భక్తి ప్రభక్తులతో ముక్కులు చెల్లించారు. శనివారం ఆలయంలో భక్తులు రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాలు నుంచి వచ్చిన భక్తులతో ఆలయంలో అటు రాహు కేతు పూజలకు. రుద్రాభిషేకం. శనేశ్వర కార్తీక మాసం. అభిషేకాలు చేయించుకోవడానికి అధికంగా భక్తులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ నాగభూషణం. టెంపుల ఇన్స్పెక్టర్ హరి యాదవ్. పిఆర్ఓ సతీష్. ఆలయ అధికారులు పాల్గొన్నారు.



# సీసీరోడ్లకు ఎమ్మెల్యే నెలవల శంకుస్థాపన

**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని రామాపురం కుప్పం నందు సీసీ రోడ్లకు మ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ శంకుస్థాపన నిర్వహించారు. మ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి ప్రతి మండలానికి రెండు కోట్లు ఇచ్చారని తెలియజేశారు. అందులో భాగంగా రామాపురం పంచాయతీకి రూ.11 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మన పలని, సెల్వం, బొమ్మన శ్రీధర్, పచ్చ మాధవ నాయుడు, బొమ్మన ఏకాంబరం, టికే శ్రీనివాసన్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

**గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లిగుంతలు రహిత ఆంధ్ర ప్రదేశ్‌లి కార్యక్రమంలో భాగంగా తడ మండలంలోని కొండూరు - కాదలూరు బి.టి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమాన్ని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ శనివారం ప్రారంభించారు. అనంతరం మ్మెల్యే మాట్లాడుతూ 860 కోట్లతో ఈ మరమ్మతులు పనులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టుతుందని అందులో భాగంగా సూళ్ళూరుపేట నియోజకవర్గానికి 4 కోట్ల 20 లక్షలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు, త్వరలోనే ఎలక్షన్ ముందు చెప్పిన సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి మురళి కృష్ణారెడ్డి, రాజారెడ్డి, ఏకంబరం, వేలూరు చంద్రయ్య, విజయమ్మ, బుజ్జయ్య, జనార్దన్ రెడ్డి, మునీంద్రయ్య, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.








## ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు...? రోడ్డు ప్రమాదాల్లో కాళ్లు చేతులు విరిగినా పట్టించుకోరా..

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోనో కొత్తపేట కుర్మాయపురం ప్రాంతంలో అధ్వానంగా ఉన్న సిసి రోడ్డుకు మోక్షం ఎప్పుడు, కాళ్లు చేతులు విరుగుతున్నా పట్టించుకోరా అంటూ బాధితులు, స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కురుమయిపురం ప్రాంతంలో నివాసం ఉంటున్న కుప్పమ్మ అధ్వానంగా ఉన్న సిసి రోడ్డుపై నడవలేక అదుపు తప్పి పడి చెయ్యి విరిగింది. సమాచారం అందుకున్న కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు, దళిత నాయకులు కన్నన్ బాధితురాలిని పరామర్శించి, నాటు వైద్యం అందించారు. అంతట బాధితురాలు కన్నన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో టిడిపి సానుభూతిపరులు అధికంగా ఉన్న విధులలో మాత్రం సీసీ రోడ్లు వేయ్యలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ కారణంగానే రోడ్డు మొత్తం గుంతల మయంగా మారిందని, ఈ రోడ్డుపై జనం నడవడానికి సైతం సౌకర్యంగా లేదని తెలిపారు. ప్రస్తుతం జరిగిన ఘటనను వెంటనే ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మణిరత్నం, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబుల సహకారంతో రోడ్డు పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.

# స్వర్ణముఖి నది ప్రక్షాళన

**- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** స్వర్ణముఖి నదిని ప్రక్షాళన చేసే దిశగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కార్యాచరణ చేపట్టారు. శనివారం రామసేతు వంతెన వద్ద చెన్నైకి చెందిన ఇంజనీరిలతో కలసి స్వర్ణముఖి నదిని పర్యవేక్షించారు. స్వర్ణముఖి నది ప్రక్షాళనకు ఎటువంటి కార్యాచరణ చేపట్టాలో చెన్నైకి చెందిన ఇంజనీర్లు అడిగి తెలుసుకున్నారు. కరకట్టకు ఇరువైపులా ఫుట్ బాత్‌లు ఏర్పాటు చేసి పచ్చని వాతావరణంలో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు తిరిగే విధంగా ఏర్పాటు చేయవలసిందిగా చెన్నైకి చెందిన ఇంజనీర్లకు తెలియజేశారు. త్వరలోనే స్వర్ణముఖి నది ప్రక్షాళన కరకట్టకు ఇరువైపులా ఫుట్ పాత్ ఏర్పాటుచేసి, ఫుట్ పాత్ పచ్చని వాతావరణంలో ఏర్పాటు ప్రజలు సంచరించే విధంగా స్వర్ణముఖి నదిని తీర్చిదిద్దుతామని త్వరలోనే వీటికి శంకుస్థాపన చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు వైసీపీ జిల్లా అధ్యక్షుడుగా భూమన ప్రమాణ స్వీకారం..

**- తిరుపతి శివారులో భారీ బహిరంగ సభ ఏర్పాటు**
**- బహిరంగ సభకు హాజరుకానున్న వైసీపీ ప్రముఖులు**
**-సర్వం సిద్ధం చేసిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా భూమన కరుణాకర్ రెడ్డిని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. ఈమేరకు ఆయన నవంబర్ 3వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు పదవీ స్వీకారం చేయనున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షునిగా తిరుపతి శివారులోని 150 అడుగుల జాతీయ రహదారికి ఆనుకుని భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గంతో పాటు జిల్లా నలు మూలల నుంచి వేలాది మంది వైసీపీ కార్యకర్తలు, నాయకులు తరలి రానున్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారాన్ని కోల్పోయిన తరువాత తొలిసారిగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ కావడంతో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని సర్వం సిద్ధం చేశారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సభా స్థలి వద్ద జరిగే ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. బహిరంగ సభకు తరలివచ్చే పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు అందరికీ ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన రీతిలో ఏర్పాట్లు సిద్ధం చేశారు.

**హాజరు కానున్న అతిరథ మహారథులు...**

ఈనెల 3వ తేదీన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడిగా భూమన కరుణాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో వైసీపీ నుంచి అతిరథ



మహారథులు హాజరు అవుతున్నారు. జాతీయ రహదారి పక్కలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి జిల్లా నలుమూలల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని చెవిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో బహిరంగ సభ జరుగుతున్నందున చుట్టుపక్కల మండలాల నుంచి ప్రతి కార్యకర్త తరలిరావాలన్నారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పూతలపట్టు - నాయుడు పేట జాతీయ రహదారికి ఆనుకుని సదరన్ స్పైస్ హొటల్ సమీపంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే భారీ బహిరంగ సభను పూర్తి స్థాయిలో విజయ వంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో ప్రముఖ వర్తమాన సినీ కథానాయకి హేమ మాలిని, కూతురు ఇషా డియోల్, ఎంపీ మంగుంట శ్రీనివాసులు రెడ్డి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## లార్వాలు వృద్ధిని అరికట్టేందుకు డ్రోన్లతో మందులు పిచికారి

**- కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** మనుషులు వెళ్లలేని ప్రాంతాల్లో దోమల లార్వాలు వృద్ధి చెందకుండా, నియంత్రించడానికి డ్రోన్లతో మందులు పిచికారి చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని వినాయక సాగర్ వద్ద శనివారం డ్రోన్లతో మందును పిచికారి చేసే రెండవ విడత కార్యక్రమాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ నగరంలో దోమల నివారణకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. అయితే మనుషులు కూడా వెళ్లలేని ప్రాంతాల్లో ఈ దోమల లార్వాలు వృద్ధి చెందుతున్నట్లు గుర్తించామని అన్నారు. అటువంటి ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా మందులు పిచికారీ చేస్తున్నామని అన్నారు. నిల్వ నీటిలోని దోమ లార్వాలను నాశనం చేసేందుకు ఆయిల్ బాల్స్ వేస్తున్నామని, ప్రతిరోజు సాయంత్రం పాగింగ్ చేస్తున్నామని అన్నారు. ఇలా దోమల పెరుగుదలను నియంత్రించ వచ్చునని అన్నారు. అధికారులు గుర్తించిన దోమల వృద్ధి ఎక్కువగా ఉన్న 32ప్రాంతాలతో పాటు మొత్తం 209 ఎకరాల్లో పైరోసిస్ ఆయిల్ ఎమల్సన్ మందును 1:4 నిష్పత్తిలో పిచికారీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజూ 20 ఎకరాల్లో ఈ మందులు చల్లే కార్యక్రమం చేస్తామని అన్నారు. 15 రోజులకు ఒకమారు ఈ స్ప్రేయింగ్ చేస్తున్నామని అన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, సెక్రటరీ అజయ్ తదితరులు ఉన్నారు.



## చిన్నారి కుటుంబానికి అండగా ప్రభుత్వం

**- ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్**

**నగరి, మేజర్‌న్యూస్:** వడమాలపేట మండలం ఏఎం పురంకు చెందిన చిన్నారిపై హత్యాచారం ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, భాధిత కుటుంబానికి రూ.10 లక్షలు పరిహారం ప్రకటించారని, ఆ కుటుంభానికి అండగా ఉంటామని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ తెలిపారు. నిందితుడుకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే హత్యకు గురైన ఏఎం పురంకు చెందిన చిన్నారి తల్లిదండ్రులను నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాలు మేరకు టీడీపీ నేతలు పరామర్శించి, ప్రభుత్వం తరపున అండగా ఉంటామని, హంతకున్ని కఠినంగా శిక్షిస్తామని ధైర్యాన్ని ఇచ్చారు.





## ఎన్నికల హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే బొజ్జల



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని అంజిమేడు గ్రామపంచాయతీ బూత్ నంబర్ 215 పోతుమానుగుంట యానాది సెంటర్‌లో నివాసముంటున్న ముస్లింలకు ఎన్నికలు ప్రచార సందర్భంగా ఇచ్చిన హామీని శనివారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తన చేతులు మీదుగా భూమికి సంబంధించి పత్రాన్ని ముస్లింలు రాజా బాయ్. మహబూబ్ బాషాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందాటి శివ శంకర్ రెడ్డి. మండల తహశీల్దార్, వీఆర్వో, సర్వేయర్, చెవిరెడ్డి గోపాలరెడ్డి పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో పెద్దపంజాణి మూడో స్థానం

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** సామాజిక పెన్షన్ పంపిణీలో పెద్దపంజాణి మండలం జిల్లాలో మూడో స్థానంలో నిలిచిందని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. 8216 మందికి పెన్షన్లు మంజూరు కాగా 8169 మందికి పంపిణీ చేసి 99.43 శాతంతో జిల్లాలో పెద్దపంజాణి మండలం మూడో స్థానంలో నిలిచినట్టు ఆయన తెలిపారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని బియ్యం పురం పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఆరుగురు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కేశవులు తెలిపారు. బంగారుపాలెం మండలం రాగిమాను పెంట ఉన్నతహాపాఠశాలలో జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వ్యాయమ ఉపాధ్యాయులు తిరుమల రాజు తెలిపారు. జిల్లా స్థాయి అండర్ 14 పోటీల్లో వినాయక, పావని సాయి, సాయి కిరణ్ మరియు అండర్ 17లో శశిరాం, మౌళి, విజయ దుర్గ ఉత్తమ ప్రదర్శన కనపరచారని ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, సుబ్రమణ్యం రెడ్డి, వెంకటరమణయ్య, డిల్లి బాబు, చిన్నయ్య చెట్టి, రంజిత్ కుమార్, మాలతి, సుమతీ, హరిప్రకాశ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారిని అత్యాచారం చేసి దారుణంగా చంపేశాడు



**నగరి, మేజర్‌న్యూస్:** వడమాలపేట మండలం ఎయం పురం (అబ్బీ కండ్రిగ) పంచాయతీ యానాది కాలనీకి చెందిన మధు కుమార్తె మూడున్నర సంవత్సరం కలిగిన చిన్నారి చెంచమ్మ అలియాస్ సాన్వికను, అదే కాలనీలో వారికి సమీప బంధువు అయినా సుశాంత్(22) యువకుడు, చెంచమ్మను చాక్లెట్లు లేస్ తీస్తానని శుక్రవారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో పొదల్లోకి తీసుకెళ్లి దారుణంగా రేప్ చేసి, చంపి అక్కడే పూడ్చి పెట్టేశాడు. చిన్నారి కోసం వెతుకులాడిన తల్లిదండ్రులు విచారించగా అసలు విషయం బయట చెప్పాడు. చిన్నారి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడు సుశాంత్ పోలీస్ అదుపులో ఉన్నాడు.

## పూర్వ విద్యార్థులు పుస్తకాలు వితరణ



**కుప్పం, మేజర్‌న్యూస్:** స్థానిక డా. వై.సి. జేమ్సయెన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో, 2004. 2007 విద్యా సంవత్సరాల్లో ఎలక్ట్రానిక్స్, 'కమ్యూనికేషన్ బ్రాంచిలో పాలిటెక్నిక్ డిప్లమో కోర్సు చదివిన పూర్వ విద్యార్థి ఎన్. స్వరూప్, తను చదివిన కళాశాల గ్రంథాలయానికి లక్ష రూపాయల విలువగల అకడమిక్ పుస్తకాలు, ఈ సెట్, గేట్, ఎంతగానో ఉపయోగ పడే పుస్తకాలను సివిల్స్ పరీక్షలకు ఉచితముగా అందజేశారు. తన ఉజ్వల భవిష్యత్తుకు డా. వై సీ జేమ్స్ యెన్ పాలిటెక్నిక్ కళాశాలలో చదవడం ఎంతో దోహద పడిందని, అప్పటి గురువుల సూచనలు, బోధనా విధానం, ప్రోత్సాహం ఎంతగానో ఉపయోగ పడ్డాయని స్వరూప్ చెప్పారు. ప్రస్తుతం తాను యూఎస్ఏలోని కాలిఫోర్నియా నగరంలో సిగ్నాగ్రూప్ నందు పైథాన్ డెవలపర్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. జగన్నాథరావు, ఎలక్ట్రికల్ విభాగాధిపతి సి. హెచ్. సుబ్బన్న, కంప్యూటర్ సీనియర్ లెక్చరర్ బాపూజీ నాయక్, లెక్చరర్లు డా. జి.ఎన్. రమేష్, కె. నరసింహులు, లైబ్రరీ ఇన్ చార్జి సుగుణ, ఎన్. స్వరూప్ చేసిన సహాయాన్ని అభినందిస్తూ, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏఓ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల రైతు సేవ కేంద్రాన్ని వ్యవసాయ శాఖ అధికారిని హేమలత శనివారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే సేవలు గురించి ప్రతి రైతుకు వివరించాలని ఆమె సూచించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉమా పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం ప్రజా దర్బార్ ప్రజావేదిక కార్యక్రమం ఏర్పేడు మండలం మండల కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మండల అధికారులతో కలిసి పాల్గొని. ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి మండల ప్రజలు తీసుకురావడం జరిగింది. ఆ వినతి పత్రాలను వెంటనే పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యేకు సంబంధించిన కొంతమంది నాయకులు. ఈ మండలంలో ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టి. భూ సమస్యలు. రెవెన్యూ సమస్యలు. పోలీస్ సమస్యలు సృష్టించారని. అవి నేడు ప్రజా దర్బార్‌లో తమ దృష్టికి రావడంతో వెంటనే వాటిని పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టిన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఇది మంచి ప్రభుత్వమని ఇక్కడ ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించే దిశగా తమ ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందన్నారు. తెలుగుదేశం నేతలు ఈ కార్యక్రమంలో రెడ్డివారి గురువారెడ్డి. ధనుంజయులు నాయుడు. పి మోహన్ నాయుడు, బాలాజీ నాయుడు. చెంచయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించండి

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద శనివారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు ఈ ధర్నాను ఉద్దేశించి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు గత 3నెలలుగా పెండింగ్ వేతనాలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు అంతే కాకుండా గత




ప్రభుత్వంలో సమ్మె కాలపు ఒప్పందాలను టీడీపీ ప్రభుత్వం అమలు చేయడంలో మీన మేషాలు లెక్కిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు మున్సిపల్ కార్మికులకు పాదరక్షలు సబ్బులు, నూనెలు, ఇళ్ల స్థలాలు గట్టి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించకపోతే పోరాట కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు అనంతరం కమిషనర్ ఫజులుల్లాకు వినతిపత్రం సమర్పించి కార్మికుల సమస్యలపై చర్చించారు స్పందించిన కమిషనర్ ఒక నెల పెండింగ్ వేతనాన్ని వారం రోజుల లోపల చెల్లిస్తామని పండగ బోనస్ 1000 రూపాయలు సహజ మరణం చెందిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారాన్ని కౌన్సిల్ తీర్మానం చేసి చెల్లిస్తామని ఆయన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నెలవల హరికృష్ణ మధు, మహాలక్ష్మమ్మ శ్యామలమ్మ నెలవల మస్తానయ్య అరావళి, రమణమ్మ భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఐఓసిఎల్ అధ్వర్యంలో మౌళిక వసతుల అభివృద్ధి పథంలో కె.గొల్లపల్లె ఉన్నత పాఠశాల ప్లస్

**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని కె. గొల్లపల్లి ఉన్నత పాఠశాల ప్లస్‌లో ఐఓసిఎల్ అధ్వర్యంలో రూ.50 లక్షల వ్యయంతో ఫుడ్ అండ్ న్యూట్రిషియన్ కింద, వంట గది, విద్యార్థులకు డైనింగ్ హాల్, బాలికల మరుగు దొడ్లు, వాలీ బాల్ కోర్టు, షటిల్ కోర్టు నిర్మించారు. డైనింగ్ హాల్ నందు ఒకే సారి 300 మంది విద్యార్థులు భోజనాలు చేయ వచ్చును. గతంలో స్వచ్ఛత పక్వాడలో భాగంగా సుమారు 15 చెత్త బుట్టలు, పచ్చదనం పరిశుభ్రత కింది జామ,కొబ్బరి, టేకు మామిడి చెట్లు మొదలగు పదిరకాల చెట్లు కూడా ఐఓసిఎల్ అందించడం జరిగింది అని ప్రిన్సిపాల్ ఎపి.లలిత తెలిపారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఐఓసిఎల్ అధికారులు ముగ్దులైనారు. గ్రామ ప్రాంతంలోని ప్రభుత్వ బడులలోని విద్యార్థులు ఎంతోచక్కగా మంచి నైపుణ్యాలతో, క్రమశిక్షణ కలిగి ఉన్నారని వారు ప్రశంసించారు. ఓ మహిళ ప్రధానోపాధ్యారాలుగా ఎ.పి.లలిత పాఠశాలను అభివృద్ధి తీసుకు వెళ్తున్నారని తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు కొనియారు. ఈమె వచ్చిన కొద్ది రోజులకే 1.5లక్షల వ్యయంతో సరస్వతి దేవి మందిరం నిర్మించడానికి కృషి చేసినారు. ఉపాధ్యాయులు సహకారంతో హెచ్.యం. 70వేల రూపాయులతో విద్యార్థులకోసం నీటి బోర్ మోటర్ తెప్పించారు. పాఠశాల ప్రాంగణం పచ్చని చెట్లలతో ,నిత్యం మంచి చల్లని గాలితో, పరిశుభ్రత తో పాఠశాల చూడ ముచ్చట గొలుపుతూ ఉంటుంది. ఇక్కడ పని చేస్తున్నా




ఉపాధ్యాయ బృందం అందరు మంచి బోధన అనుభవం కలిగిన సీనియర్ ఉపాధ్యాయులే ఉన్నారు. విద్యార్థులకు హైందవ, భారతీయ సాంస్కృతి, సంప్రాదాయలతో ప్రతి పండుగ యొక్క విశిష్టతను తెలియజేసే కార్యక్రమాలు నెలలో ఓ రోజు సాయంత్రం కొంత సేపు వివరిస్తూఉంటారు. సుమారుగా 430 విద్యార్థులతో కళకళలాడుతుంటుంది. ఐఓసిఎల్ డిజిఎం అమితాబ్ సర్దార్, అధికారులు కైలాష్ కాంత్, అరుణ్ ప్రసాద్ మొదలైన వారు బడి అభివృద్ధికి సహకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీరాములు మృతదేహానికి పలువురు నివాళి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో బలిజి మొండి వెంగళపల్లి గ్రామానికి చెందిన పోటుగారి శ్రీరాములు అనారోగ్యంతో మృతి చెందాడు. శ్రీరాములు మృతదేహానికి పలువురు నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షులు పోటుగారి గంగయ్య, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, మొండి వెంగనపల్లి ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షుడు హనుమంతు రెడ్డి, మండల జనసేన పార్టీ యువజన అధ్యక్షుడు కావలి సతీష్, యువ నాయకులు కావలి హరినాథ్, లోకేష్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కలెక్టర్, జేసీని కలిసిన జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె. వి. చౌదరి కార్యదర్శి కె. రఘురామి రెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో తిరుపతి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ ఐఏఎస్, జాయింట్ కలెక్టర్ శుభమ్ బన్సల్‌ని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భముగా కెవి చౌదరి పలు వ్యాపారసంస్థలు, అభివృద్ధి కొరకు, నైపుణాభివృద్ధి విషయములు గురించి చర్చించుకున్నారు. అనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సానుకూలముగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## 5న పెద్దశేష వాహనంపై మలయప్ప స్వామి దర్శనం

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలో నవంబరు 5వ తేదీన నాగుల చవితి పర్వదినం సందర్భంగా పెద్దశేష వాహనంపై రాత్రి 7 నుండి 9 గంటలవరకు శ్రీ మలయప్పస్వామివారు ఉభయ దేవేరులతో కలిసి దర్శనమివ్వనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి.శ్రీ వేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్య పూజలు అందుకుంటున్నారు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీ వైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు.ఈ విధంగా స్వామివారు, దాసభక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన శ్రీ ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కూడి తిరువీధులలో విహరిస్తూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని కూడా సాక్షాత్కరింపచేస్తాడు. అందుకే బ్రహ్మోత్సవ వాహన సేవలలో కూడా తొలి ప్రాధాన్యత ఆదిశేషునికే ఆ భగవంతుడు ప్రసాదించాడు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌కు సన్మానం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యతలు యుగంధర్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను రేణిగుంట విమానాశ్రయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ జన సైనికులు పాల్గొన్నారు.

## యుటియఫ్ అధ్యక్ష్య,కార్యదర్శులుగా సహదేవయ్య, లోకనాథ్ రెడ్డిలు



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** చౌడేపల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశం లో నూతన మండల అధ్యక్షులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చారాలలో పనిచేస్తున్నటువంటి ఈ.సహదేవయ్యను, కార్యదర్శిగా మండల పరిషత్ పాఠశాల యస్. అగ్రహారంలో పనిచేస్తున్నటువంటి జి.లోకనాథ రెడ్డిను ఖోశాధికారిగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చౌడేపల్లిలో పనిచేస్తున్నటువంటి డి.రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆ సంఘ రాష్ట్రనాయకులు రఘుపతి రెడ్డి,జిల్లా కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి ముఖ్య అథితులుగా హాజరైనారు.ఈ సందర్బంగా అధ్యక్షులు సహదేవయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పై రాజీలేని పోరాటం చేస్తామని,ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యయ సంఘం ఎప్పుడూ ఉపాధ్యాయ పక్షపాతిగా ఉంటుందని,ఎప్పటికప్పుడు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్బంగా యుటియఫ్ అధ్యక్షులు గా సహదేవయ్య ఎన్నికైనందుకు అతని మిత్రబృదం హర్షం వ్యక్తం చేస్తూ ఇటువంటి ఉన్నత పదవులు ఎన్నో అధిరోహించాలని,ఆయనను దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.

## విద్యార్థికి ఆర్థిక సాయం



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ధరణికోట మహేష్ అనే విద్యార్థికి బడికాల వెంకటేష్, వేంకట కీర్తి, కందనూరు శేషాద్రి శర్మ,పారా నందగోపాల్ శర్మల ఆర్థిక సౌజన్యంతో సంస్థ ప్రతినిధులు పారా హేమంత్ కుమార్ శర్మ, దీవి అనంతబాబు రూ. 6వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధి పారా హేమంత్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఇంటి యజమానిని కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ఎంసీఏ చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నెల్లూరు జిల్లా కోవూరుకు చెందిన ధరణికోట మహేష్ సంస్థను సంప్రదించగా గతంలో రూ.6వేలను అందించారని, రెండవ విడతగా దాతలు దాతృత్వంతో రూ.6వేలు నేడు అందించామన్నారు. కార్యక్రమంలో అరసి నరేష్ శర్మ, నందు తదితరులు పాల్గొన్నారు.

## నెల్ కాస్ట్‌లో ప్రమాదం... ఆపరేటర్ మృతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** నెల్ కాస్ట్ పరిశ్రమలో చోటుచేసుకున్న ప్రమాదంలో షిఫ్ట్ ఆపరేటర్ గోపీకృష్ణ(35) మృతి చెందారు. శనివారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో కోర్ బాక్స్ లో ఇరుక్కుని చనిపోయాడు. పరిశ్రమలో కొద్ది రోజులుగా నిత్యం ఏదో ప్రమాదం చోటుచేసుకుంటున్నా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. యాజమాన్యం నిర్లక్ష్యంపై మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వేడుకగా గోవర్ధన్ పూజా మహోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** లోకసంరక్షకుడైన శ్రీకృష్ణభగవానుడు తన చిటికెన వేలితో గోవర్ధన గిరి పర్వతాన్ని ఎత్తి గోవులను యాదవులను కాపాడిన రోజును పురస్కరించుకొని ఇస్కాన్ మందిరంలో శనివారం గోవర్ధన్ పూజా మహోత్సవం అత్యంత వేడుకగా నిర్వహించారు. అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఇస్కాన్ మందిరాల్లో ఈ గోవర్ధన్ పూజా మహోత్సవ వేడుకలను నిర్వహించడం అనవాయితీ. ఇందులో భాగంగా తిరుపతిలోని ఇస్కాన్ మందిరంలో ఎన్నడూ లేని విధంగా కమలమందిరంలో శ్రీరాధాగోవిందులు, అష్టసఖులు కొలువైన గర్భగుడిని వివిధ పుష్పాలు, పూల మొక్కలతో రంగు రంగుల విద్యుత్ వెలుగులతో బృందావనాన్ని తలపించేలా అద్భుతంగా తీర్చిదిద్దారు. అనంతరం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 4.90 గంటలకు మంగళహారతి, 7.30 గంటలకు ప్రత్యేక దర్శన హారతి సమర్పించారు. 8 గంటలకు గురు పూజ చేపట్టారు. 12 గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ శ్రీగిరి గోవర్ధనుడికి మహా శంఖాభిషేకం వేడుకగా చేపట్టారు. ఈ సందర్భంగా ఇస్కాన్ లోని సమావేశ మందిరంలో ఇస్కాన్ మందిరం అధ్యక్షుడు రేవతి రమణదాస్చి నిర్వహించిన గోవర్ధన లీలల ప్రచవనం ఆకట్టుకుంది. అలాగే ఇస్కాన్ మందిరంలోని గోశాలలో శాస్త్రోక్తంగా గోపూజ నిర్వహించారు. గోవర్ధన్ పూజా మహోత్సవం సందర్భంగా వందలాది మంది భక్తులు ఇస్కాన్ మందిరానికి విచ్చేసి శ్రీరాధాగోవిందులను దర్శించుకున్నారు. ఇస్కాన్ మందిరం గర్భగుడిలో ప్రత్యేకంగా అలంకరించిన బృందావనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ మందిరం కార్యదర్శి లీలాపారాయణదాస్, ఇస్కాన్ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.





## వంద కిలో మీటర్లు వెళ్లి పెన్షన్ అందించిన సచివాలయ ఉద్యోగి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి గ్రామపంచాయతీ చిట్రెడ్డిపల్లి కి చెందిన పి.మునెమ్మ తన కుమార్తె గంగాధర నెల్లూరు పుల్లూరుకు ఇంటికి వెళ్ళి అక్కడ జారిపడి కుడికాలు దెబ్బతగిలి అక్కడే వైద్యం చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుందని తెలుసుకుని,చౌడేపల్లి సచివాలయం 2 సర్వేయర్ చంద్రశేఖర్ చౌడేపల్లి నుండి గంగాధర నెల్లూరు పుల్లూరు కు దాదాపు 100 కిలోమీటర్లు వెళ్ళి పించను ఇచ్చిరావడం జరిగింది.చంద్రశేఖర్ మానవతాదృక్పధాన్ని మెచ్చుకొని అధికారులు అభినందించారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

**- పలమనేరు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ లిఖిత**



**పలమనేరు, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 14వ తేదీ జరనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని పలమనేరు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ లిఖిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ సమీపంలోని జూనియర్ సివిల్ కోర్టు నందు పోలీసులు, న్యాయవాదులచే సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జ్ లిఖిత మాట్లాడుతూ....జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం కక్షిదారులకుజరుగుతుందన్నారు.అలాగే రాజీమార్గమే రాజ మార్గమని దీన్ని ఇరు పార్టీల కక్షి దారులు అర్థం చేసుకోవాలని ఆమె తెలిపారు. కావున డిసెంబర్ నెల 14వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ద్వారా న్యాయవాదులు పోలీసు అధికారులు సిబ్బంది తమ వంతు సహాయ సహకారాలను అందజేసి ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి కృషి చేయాలని అమే కోరారు. అలాగే న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు,సభ్యులు పోలీస్ లు మాట్లాడుతూ... డిసెంబర్ నెల 14వ తేదీన జరనున్న జాతీయ లోక్ అదాలత్ నందు కేసుల పరిష్కార నిమిత్తం జడ్జ్ లిఖిత ఆదేశాల మేరకు అన్ని కేసుల పరిష్కారానికి సంబంధించి తాము కృషి చేస్తామన్నారు. ఇందులో కక్షి దారులకు తమ వంతు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చి రాజీ మార్గమే రాజమార్గమన్న నేపథ్యంలో కేసులు పరిష్కారానికి కృషి చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించి జిల్లాలో పలమనేరు కు సంబంధించి ఎక్కువ కేసులు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఇందులో సీనియర్ న్యాయవాదులు లక్ష్మీపతి. పరమశివప్ప,ఎల్ భాస్కర్, లతోపాటు పరువు న్యాయవాదులు పోలీస్ శాఖ చెందిన సిఐలు ఎస్సైలు స్వర్ణ తేజ, తదితరులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి కాకి కృష్ణయ్య : రవికుమార్ ఆరోపణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అంబేద్కర్ వారసులమని చెప్పి దళిత కులాన్ని అడ్డం పెట్టుకొని తద్వారా దందాలు చేస్తూ తన స్వలాభం కోసం పనిచేసే కాకి కృష్ణయ్య సాటి దళితులను సైతం దగా చేసి దళిత ద్రోహి అని రేణిగుంట మండలం అత్తూరు గ్రామానికి చెందిన రవికుమార్ ఆరోపించారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాకి కృష్ణయ్య దళితులకు చేసిన అన్యాలను మీడియాకు వెల్లడించారు. స్టార్ కృష్ణ అలియాస్ కాకి కృష్ణయ్య దళిత నాయకుడు అని చెప్పుకుంటూ ఏనాడు దళితుల పక్షాన పోరాడి న్యాయం వారికి న్యాయం చేసిన దాఖలలో లేవన్నారు. అతనికి సమాజ సేవలు కంటే తన కుటుంబం ప్రయోజనాలే ప్రయోజనాల కోసం అక్రమ ఆస్తులు సంపాదించడమే లక్ష్యంగా ముందుకెళుతూ కోట్లు



గడించారన్నారు. అతని వద్ద మోసపోయిన బాధితులు చాలా మంది ఉన్నారని తెలిపారు. అతని చేతిలో మోసపోయిన తాను కూడా ఓ బాధితుడని తెలిపారు. 2003 నవంబర్ 1న తన సొంత వదిన కొత్తూరు హరిత రోడ్డు ప్రమాద ఘటనలో మరణించిందని తెలిపారు. రోడ్డు ప్రమాదానికి కారకుడైన యజమానితో మధ్యవర్తం నడిపి అతని వద్ద సొమ్ములు తీసుకుని ఒక వ్యక్తిని కోల్పోయిన కుటుంబాన్ని దగా చేసాడని ఆరోపించారు. ఇలా చెప్పుకుంటూ పోతే అతను చేసిన తప్పులు చాలనే ఉన్నాయని, చాలామంది బాధితులు కూడా ఉన్నారన్నారు. ఇతడు దళితులకు ద్రోహం చేయడమే కాకుండా అగ్రవర్ణాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతూ బెదిరిస్తూ దందాలు, సెటిల్మెంట్లు, చేస్తూ లబ్ది పొందారున్నారు. సాధారణమైన ఆర్టీసీ కండక్టర్ గా ఉన్న కాకి కృష్ణయ్య కోట్ల ఆస్తి ఎలా సంపాదించారని ప్రశ్నించారు. ఇతని తప్పులు సమర్థిస్తూ కొంతమంది దళిత నాయకులు అతని వెనవేసుని రావడం సరికాదని, కాకి కృష్ణయ్యపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వెంకటరమణ, గోవర్ధన్, గోపి, సంతోష్ పాల్గొన్నారు.

# శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపండి : ఎస్పీ

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని అక్టోబర్ నెల పదవీ విరమణ పొందిన పోలీసులకు చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం నగరంలోని స్థానిక పోలీసు అతిథి భవనంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ దాదాపు 43 సం పాటు అంకిత భావంతో అందించిన సేవలను పోలీసు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పోలీసు డిపార్టుమెంటు నందు పనిచేయడం సవాలుతో కూడుకొన్నదని, కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధతతో విధులు నిర్వర్తించి నందుకు పోలీసు శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. విధుల్లో చేరిన నాటి కాలంలో అప్పటి పరిస్థితులను తట్టుకుని కుటుంబానికి దూరంగా ఉంటూ విధులు నిర్వర్తించడం మామూలు విషయం కాద న్నారు. పదవీ విరమణ తరువాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. మీ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని, మీ కుటుంబ సభ్యులతో మీ యొక్క ఈ ప్రయాణం సుఖ సంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. పదవీ విరమణ తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, ఎలాంటి సమస్య వచ్చినా తమను సంప్రదించాలని సూచించారు. విశ్రాంత పోలీసులు కుటుంబ సభ్యుల కోసం ఆరోగ్య పరంగా అత్యవసర సమయాలలో ఒక వాహ నం ఏర్పాటు చేసామని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, సన్నిహితులతో పాటు ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ ఆర్.శివనంద కిషోర్, ఏ.ఆర్ డి.ఎస్పీ మహబూబ్ బాషా, ఆర్ఐలు భాస్కర్, సుధాకర్, చంద్రశేఖర్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్‌లు పాల్గొన్నారు.



# కపిలేశ్వరాలయంలో హోమ మహోత్సవాలు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

హోమం (చండీహోమం), నవంబరు 19నుంచి 29 వరకు కపిలేశ్వర స్వామి వారి హోమం (రుద్ర హోమం) నిర్వహించనున్నారు. నవంబరు 29న శివపార్వతుల కల్యాణంచేపడతారు. నవంబరు 30న శ్రీకాలభైరవ స్వామివారి హోమం, డిసెంబరు 1న చండి కేశ్వరస్వామివారి హోమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు రూ.500లు చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. పవిత్రమైన కపిలతీర్థంలోని కపిలేశ్వర స్వామివారి క్షేత్రంలో హోమాల్లో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమని అర్చకులు వెల్ల డించారు.





ఈ కార్యక్ర మంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్రబాబు, ఏఈవో సుబ్బరాజు, సూప రింటెండెంట్లు కృష్ణవర్మ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆసుపత్రిలో భవన నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలి

**వైద్య సౌకర్యాలపై రోగులతో మాట్లాడిన టీటీడీ ఈఓ జె.శ్యామలరావు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి మహానగరంలో పేరుపొందిన స్విమ్స్ ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న శ్రీ బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ, సెంట్రల్ డ్రగ్ స్టోర్, ఇతర భవనాలను వేగవంతంగా పూర్తి చేసి రోగులకు అందుబాటు లోనికి తీసుకురావాలని ఇంజ నీరింగ్ అధికారులను టీటీడీ ఈఓ జె.శ్యామలరావు ఆదేశించారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి. కుమార్‌తో కలిసి శనివారం సాయంత్రం స్విమ్స్‌లోని వివిధ విభాగాలలో రోగులకు అందుతు న్న వైద్య సౌకర్యాలపై ఈవో సమీక్షించారు. ఇందులో ప్రధాన మైన విభాగాలతో పాటు, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, న్యూరాలజీ తదితర విభాగాధి పతులతో వారి వారి విభాగాలలో జరుగుతున్న చికిత్సలు, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, రోగుల సంఖ్య పెంచేందుకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షిం చారు. అనంతరం జనరల్ వార్డ్, పద్మావతి ఆసుపత్రిలోని మూడవ అంతస్తులోని ఆపరేషన్ థియేటర్లు పరిశీలించి పలు సూచనలు చేశారు. తరువాత అత్యవ సర చికిత్స విభాగంలో వైద్యులు రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, ఇతర సౌకర్యాలు, ఎన్‌టిఆర్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలు, ఓపి రిజిస్ట్రేషన్ తదితర అంశాలను రోగులను అడిగి తెలుసు కున్నారు. రోగుల సహాయకుల గదిని పరిశీలించి అక్కడ వేచి ఉన్న వారితో టీటీడీ అందిస్తున్న భోజనం, వైద్య సౌకర్యాల గురించి ఈఓ మాట్లాడి తెలుసు కున్నారు. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా వి.కోటకు చెందిన దొరస్వామి(గుండె ఆపరేషన్), కడప జిల్లా జమ్మల మడుగుకు చెందిన సుబ్బారావు ( హెర్నియా ఆపరేషన్), చిత్తూరుకు చెందిన చక్రవర్తి (హాట్ ఆపరేషన్), జనరల్ సర్జరీ చేయిం చుకున్న సాయినాథ్ తదితర రోగులతో ఈవో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులు, వారి సహాయ కులు టీటీడీ అందిస్తున్న నాణ్యమైన వైద్యం, ఇతర సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, ఎస్ఈ మనోహరం, ఈఈలు ప్రసాద్, మల్లికార్జున్, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, ఆర్ఎంఓ డాక్టర్ కోటిరెడ్డి, నర్సింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రభావతి, పలువురు వైద్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా జిత్తు జూవెలర్స్ అధినేత జితేంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

**హాజరైన ఎమ్మెల్యేలు మురళీమోహన్, ఆదిమూలం, క్రైమ్ ఏఎస్పీ నాగభూషణం, డీఎస్పీ రవి కుమార్ తిరుపతి గోల్డ్ అండ్ సిల్వర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీ సత్యనారాయణ, కమిటీ నేతలు, సభ్యులు, పలువురు స్నేహితులు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిత్తు జువెలర్స్ అధినేత ఎస్ జితేంద్ర కుమార్ పుట్టినరోజు వేడుకలు తిరుపతిలో ఘనంగా జరిగాయి. జిత్తు పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం పూతలపట్టు ఎమ్మెల్యే ఏ మురళీమోహన్, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తిరుపతి క్రైమ్ ఏ ఎస్పీ నాగభూషణం, డీఎస్పీ రవికుమార్, తిరుపతి గోల్డ్ అండ్ సిల్వర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి సత్య నారాయణ జిత్తు పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిత్తు కేక్ కట్ చేసి వారి మధ్యలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. వారి మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపు కోవడం ఎంతో సంతోషంగా ఉందని జిత్తు తెలియ జేశారు. అనంతరం తిరుపతి గోల్డ్ అండ్ సిల్వర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేవి సత్య నారాయణ మాట్లాడుతూ అందరివాడు జిత్తు పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉంద న్నారు.



తిరుపతి గోల్డ్ అండ్ సిల్వర్ మర్చంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షు లుగా ఉండడం మరింత అభినందనీయమన్నా రు. జిత్తు మరెన్నో పుట్టినరోజు వేడుక లను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో అసోసియేషన్ సెక్రటరీ చిన్ని, మెంబర్స్ రంగా, గోవర్ధన్, కైలాస్, సునీల్, బాబు, తిరు మల, వెంకటేష్, జిత్తు అభిమానులు స్నేహితు లు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## ప్రొఫైల్ యాప్ పై అవగాహన ఉండాలి

గూడూరు రూరల్ మేజర్ న్యూస్: స్వయం సహాయక ప్రొఫైల్ యాప్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని మెప్మా పీడీ రాధమ్మ పేర్కొన్నారు. గూడూరు మునిసిపాలిటీ నందు మెప్మా సీవో, డీఈవో ఆర్పీలకు ఎస్ హెచ్ జి ప్రొఫైలింగ్ యాప్ పై శిక్షణా కార్యక్రమాన్ని పిడి రాధమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ మాట్లాడు తూ గత 5 సంవత్సరాలుగా మెప్మా సైట్ నందు సభ్యులు, బ్యాంకులు మారినా ఏ ఇతర మార్పులు జరిగి వున్నా సైట్ లో ఎలాంటి మార్పులు చేసేందుకు అవకాశం ఉండేది కాద న్నారు. నూతనంగా రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం మెప్మా సైట్లో మార్పుల చేర్పు చేసే ధ్రుడ సంకల్పంతో ఎస్ హెచ్ జి ప్రొఫైలింగ్ యాప్ ను ప్రవేశ పెట్టిందని ఆర్పీ లందరూ సభ్యులకు ఆన్లైన్ నందు వున్న ప్రతి గ్రూప్ డేటాను యాప్ నందు వున్న మొత్తం డేటాను సరిచూసుకొని కరెక్ట్ డేటానే అప్ లోడ్ చేయాలన్నారు. ప్రతి ఆర్పీ రోజు కు 2 గ్రూపులు ఖచ్చితంగా చేయాలని, గ్రూప్ డేటా అప్లోడ్ చేసే సమయం లో ప్రతి ఒక్క సభ్యురాలు వుండాలని తెలిపారు, పై డేటా అప్లోడ్ చేసిన తదుపరి క్రొత్త సభ్యుల డేటా ఇతర వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు, కావున ప్రతి ఆర్పీ షెడ్యూల్ ప్రకారం డేటా నమోదు చేయాలని తెలిపారు. పై కార్యక్రమంలో గూడూరు సీఎంఎంపెంచలయ్య, టిఈఐబిల్ గోపి, కృష్ణవేణి, టి యి ఎల్ హెచ్ ప్రమీల, టి యి ఎస్ ఎస్ భాస్కర్, సీవో చందన, డి ఆర్ పి వసంత, టిఎల్ఎఫ్ ఓబీలు, డీఈవో , ఆర్పీలు లు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు సిఎన్ఆర్ విద్యార్థులు ఎంపిక

**గుడిపాల, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి పోటీలకు సిఎన్ఆర్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ కళాశాల అధినేత లోకేష్ శనివారం తెలిపారు. చిత్తూరు మెసానికల్ క్రీడా మైదానంలో జరిగిన అండర్ 19 కోకో పోటీలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హరికాంత్, ఝాన్సీ రాణి మరియు తిరుపతి మంగళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ 17 బేస్బాల్ పోటీలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జ్యోత్స్న అలాగే దేవి విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులు అండర్ 14 బేస్బాల్ జిల్లా స్థాయి పోటీలలో 9వ తరగతి చదువుతున్న గౌతం, మనోజ్ ఆరవ తరగతి చదువుతున్న లిల్లీదర్ లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల అధినేత ప్రశంసించి మరిన్ని క్రీడల్లో రాణించి మంచి క్రీడాకారులుగా తయారవ్వాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుధా ,తెలుగు అధ్యాపకులు అర్జున్, వ్యాయామ ఉపాధ్యాయుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి

**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు జరిమానా తప్పదని వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని నాయుడుపేట టౌన్ ఎస్సై శ్రీహరి బాబు తెలిపారు. శనివారం నాయుడుపేట పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వాహనదారులకు అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి బయటపడేందుకు హెల్మెట్ ఏ విధంగా ఉపయోగపడుతుందో వాహనదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాంతక ప్రమాదాల నుంచి కాపాడుకోవచ్చునన్నారు. ఇకపై హెల్మెట్లు ధరించని వారిపై ప్రభుత్వం నిర్దేశించిన మేర కు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపడం నేరమన్నారు. ప్రయాణ సమయంలో తగిన రికార్డులను తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపకుండా సురక్షితంగా గమ్యం చేరుకో వాలన్నారు.ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు తమ కుటుంబ సభ్యులను గుర్తు చేసుకోవాలన్నారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.



## చిత్తూరు జిల్లా సీనియర్స్ షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక

**కుప్పం, మేజర్ న్యూస్:** నవంబర్ 4వ తేది సోమవారం ఉదయం 9 గంటలకు రామకుప్పం మండలం డా.బి. ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో, చిత్తూరు జిల్లా సీనియర్స్ బాలురు మరియు బాలికలకు షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక చేయడం జరుగుతుందని అసోసియేషన్ చేర్మన్ ఎ. మొహేష్, కార్యదర్శి వేణుగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలో కర్నూల్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు చిత్తూరు జిల్లా బాలురు మరియు బాలికల జట్లని ఎంపిక చేయడం జరుగితుందని ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్ తెలియజేసారు.ఈ కార్యక్రమానికి కోశాధికారి సెల్వం, వైస్ ప్రెసిడెంట్ లోకనాథం, రమణ రెడ్డి, జాయింట్ సెక్రటరీ జబీర్, పి. ఈ.టి. లు స్వాతి, జమున, సబితా పాల్గొన్నారు.



## నారాయణ ఇంజనీరింగ్ కళాశాల లో అథ్లెటిక్ మీట్

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరు లో శనివారం అథ్లెటిక్ మీట్ నిర్వాహించారు. ఈ కార్యక్రమానికి గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలవిద్యార్థులు, నారాయణ ఫార్మసీ కళాశాల విద్యార్థులు 100 మీటర్లు , 200 మీటర్లు, 400 మీటర్లు, 4%శ%400 మీటర్ల రిలే, లాంగ్ జంప్, షాట్ పుట్ మరియు 4%శ%100 మీటర్ల రిలే ,జావెలిన్ త్రో మొదలగు ఈవెంట్స్ లో 700 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప అతిధిగా గూడూరు డి.ఎస్.పి. వి.వి.రమణ కుమార్ మాట్లాడు తు క్రీడలు మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయి, ఎందుకంటే ఇది మనల్ని ఆరోగ్యంగా, సంపన్నంగా మరియు చురుకుగా ఉంచుతుంది. ఆరోగ్యవంతమైన శరీరం ఉన్నప్పుడే మనం ఆరోగ్యకరమైన మనస్సును కలిగి ఉండగలం. మనం మన శారీరక మానసిక శ్రేయస్సును కాపాడుకున్నప్పుడు గొప్ప విజయాలు మనకువస్తా యన్నారు. భాను ప్రకాష్ జాతీయ హాకీ క్రీడాకారుడు, నెల్లూరు పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. విద్యార్థులు ట్రోఫీలు లేదా బహుమతులు గెలుచుకునే లక్ష్యంతో తరచుగా పోటీ క్రీడా కార్యకలాపాలలో పాల్గొనాలని తెలియజేసారు. బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ కళాశాల డైరెక్టర్ దత్తాత్రేయశర్మ, ప్రిన్సిపాల్ వి. రవిప్రసాద్ డీన్.కె. విశ్వక్సేన రెడ్డి క్రీడలు మన సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి, జీవితంలో ఉన్నత స్థాయి ని తీసుకువస్తాయి!క్రీడలు మన నైపుణ్యాన్ని వెలికితీస్తాయి. స్వయం ప్రతిపత్తికి క్రీడలు కీలకం. అని విద్యార్థులకుతెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, ఫిజికల్ డైరెక్టర్స్ , ఎ.ఓ కొండారెడ్డి, ఎ. ఓ.యం , అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.






## లక్ష్మీ నారసింహస్వామి దేవస్థానంలో అన్నదానం

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని కుందుకూరు అలీ మిలి గ్రామాల మధ్య ఉన్న కనుమరాయకొండ పై వెలిసియున్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండపైన కార్తీక మాసం పుష్కరించుకొని దేవస్థానంలో శనివారం ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ (అన్నదానం) లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కనుమరాయకొండ శ్రీ లక్ష్మీ నారసింహస్వామివారిని దర్శించి తరించాలని ఆలయ నిర్వాహకులు కోరారు.





## సేంద్రియ ఎరువులతోనే సత్ఫలాలు

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** రబీ వరి సాగులో సేంద్రియ ఎరువులు అధికంగా వాడడం వలన మంచి దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ జిల్లా ట్రైనింగ్ కో ఆర్డినేటర్ భాస్కరయ్య తెలిపారు. గూడూరు డివిజన్ పరిధిలో పని చేస్తున్న గ్రామ విస్తరణ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పొలాలకి పశువుల ఎరువు, పచ్చిరొట్ట అధికంగా వాడడం వలన నేల గుళ్ళబారి, వేర్లు బాగా వృద్ధిచెంది అధికంగా పిలకలు వచ్చి మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. విస్తరణ సిబ్బంది ఎప్పటికప్పుడు సాగులో సాంకేతిక అంశాలు తెలుసుకుని రైతులకు సహకారం అందించాలని కోరారు. వృత్తి పట్ల నిబద్ధత కలిగి, భాద్యతలు నిర్వర్తిస్తే రైతులు సంతోషంగా ఉంటారని వివరించారు.వరిలో శాస్త్రీయంగా నారు పెంపకం, పొలంలో ఎరువుల యాజమాన్యం గురించి వ్యవసాయ అధికారి వేణుగోపాల రావు వివరించారు. వరిలో అధికంగా యూరియా వాడకం వలన చీడలు అధికమై రైతుకు నష్టం వస్తుందని తెలిపారు. వరిలో పొటాష్ వాడకం వలన పంట నాణ్యత పెరుగుతుందని , జింకు వరికి తప్పక వేయాలని తెలిపారు.ఉద్యాన అధికారి కార్తీక్ ఉద్యాన పంటలు సాగులో, ఉద్యాన శాఖ అందిస్తున్న వివిధ పథకాల గురించి వివరించారు. గూడూరు డివిజన్ లో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉందని, సిబ్బంది రైతులను ఆ దిశగా ప్రోత్సహించాలని కోరారు. గూడూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన వృక్ష ఆయుర్వేద రైతు రాధాకృష్ణా రెడ్డి, వృక్ష ఆయుర్వేద పద్ధతిలో పంటల సాగు గురించి సిబ్బందికి వివరించారు. ఈ పద్ధతి ద్వారా తను సాగు చేస్తున్న మామిడి, వరి, పసుపు, మిర్చి సాగు పద్ధతులు, మార్కెటింగ్ విధానం గురించి వివరించారు. శిక్షణ ముగింపులో సిబ్బందికి పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పరీక్షల్లో విజయం సాధించిన వారికిగూడూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.గోపి నాయక్ అభినందించారు. శాస్త్రీయంగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమములు రైతులకు ఉపయోగకరంగా ఉందని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ విస్తరణ సిబ్బంది, మండల వ్యవసాయ అధికారులు చెంచురెడ్డి , రమేష్, భవాని, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సెంటర్‌లో జాబ్ మేళా

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్, సీడప్ మరియు డిఆర్డిఏ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సెంటర్ (ఎన్ఎసి) నందు 04వ తేది సోమవారం ఉదయం 9 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహిం చబడును. ఈ జాబ్ మేళా ఎన్ఎసి శిక్షణా కేంద్రం ఎదుట, ఎస్వీ మెడికల్ కళాశాల, తిరుపతి. ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలైన ఎస్ బి బి మెడికేర్, ఇండో ఎంఐఎం, అమరరాజా గ్రూప్, శ్రీరామ్ చిట్స్ మొదలగు కంపెనీలలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిం చబడును. విద్యార్హతలు: పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా బీటెక్ లేదా ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణ అయిన యువతీ యువకులు అర్హులు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు ఆధార్ కార్డు జిరాక్స్, విద్యార్హత సంబందించిన సర్టిఫికెట్స్ జిరాక్స్, బయోడేటా ఫామ్‌తో జాబ్ మేళాకు హాజరు అవ్వవలెను అదేవిధంగా క్రింద ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవలెను అని తిరుపతి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆర్ లోకనాథం ఒక ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9703437472 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆర్ లోకనాథంను సంప్రదించగలరు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ఘన స్వాగతం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాలు కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కి రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా విమానాశ్రయంలో నియోజకవర్గ నాయకులు. జనసైనికులు. వీర మహిళలు. బారీ గజమాలతో నాదెండ్ల మనోహర్‌కి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు. నాయకులు. జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ



వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఆవర ణలో తిరుపతి చెందిన కృష్ణమూర్తి శ్రీ దేవి, లోపా ముద్రమయి వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించినట్లు ఆలయ అధికారి సురేష్ బాబు తెలిపారు.

## రూట జిల్లా అధ్యక్షులు గా గుండ్లూరు మునీర్ అహ్మద్ ఏకగ్రీవం



**పలమనేరు మేజర్ న్యూస్:** ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం పలమనేరు ఉన్నత పాఠశాల లో రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు హిదాయతుల్లా ఆధ్వర్యంలో ఉర్దూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖలందర్ బాషా ఎన్నికల అధికారిగా వ్యవహరించగా అసోసియేట్ అధ్యక్షులు హాసనుల్లా సాహెబ్ , నఖీయుల్ల పరిశీలకులుగా వ్యవహరించి చిత్తూరు జిల్లా ఎన్నికలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలలు అభివృద్ధికి కృషి చెయ్యాలని కోరారు. ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని రూట రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ గారు తెలిపారు. ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరగడంతో చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా జి.మునీర్ అహ్మద్, జిల్లా ప్రధనకార్యదర్శి గా పి ఎస్.జి.మహమ్మదుల్లా షా,కోశాధికారిగా షేక్ ఇలియాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెన్ట్ గా రబ్బానీ, గౌరవ అధ్యక్షులుగా మహమ్మదలి ఎన్నికయ్యారు. ఎన్నికైన వారితో రూట రాష్ట్ర కో ఆర్డినేటర్ అయ్యూబ్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఉర్దూ పాఠశాలు, ఉర్దూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని హత్య చేసిన కేసులో తనయుడు అరెస్ట్



**వాకాడు మేజర్ న్యూస్ :** మండలంలోని దుగరాజపట్నం గ్రామపంచాయతీ పరిధిలో పులింజేరి వారిపాలెం గ్రామంలోని తండ్రిని హత్య చేసిన కేసులో తనయుడు తుపాకుల రమేష్ ను పోలీసుల అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. శనివారం వాకాడు సర్కిల్ కార్యంలోని సీఐ హుస్సేన్ భాష విలేకరు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఐ హుస్సేన్ భాష మాట్లాడుతూ మండలంలోని పురింజేరివారి పాలెం గ్రామంలోని తండ్రి చిన్న సుబ్బరామయ్య పై కుమారుడు తుపాకుల రమేష్ దాడి చేసి పరారయ్యాడు , వాకాడు ఎస్సై నాగబాబు, పోలీస్ సిబ్బంది ఆరా తీసి పట్టుకొన్ని అరెస్టు చేశామన్నారు. పోలీస్ సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.

## సముద్ర ముఖద్వారాలను పరిశీలించిన రాష్ట్ర కమిషనర్ బృందం



**వాకాడు మేజర్ న్యూస్ :** వాకాడు మండలం లోని పూడి రాయిదొరువు వద్ద సముద్ర ముఖద్వారాన్ని శనివారం రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ డోల శంకర్, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగావాకాడు మండలంలోని పూడిరాయి దొరువు వద్ద సముద్ర ముఖద్వారం అభివృద్ధి పరీక్ష నిమిత్తం కేంద్ర,రాష్ట్రాలు ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చి సముద్ర ముఖద్వారాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఆ ప్రాంతంలోని నివసిస్తున్న మత్స్యకారులు, కాపులను వివరాలు అడిగి తెలుసుకున్నారు, స్థానిక నాయకులు ద్వారా సమాచారం తీసుకొని ఆ ప్రదేశాలను సందర్శించారు, ఈ సందర్భంగా తదుపరి ముఖద్వారం పనుల నిమిత్తం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. వారి వెంట బిజెపి సీనియర్ నాయకులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, ఎఫ్టిఓ రెడ్డి నాయక్, రఘుబాబు, మధుసూదన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చిన్నారి కుటుంబాన్ని పరామర్శించనున్న హెూంమంత్రి అనిత

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఏఎం పేట ఎస్టీ కాలనీలో అత్యాచారం, హత్యకు గురైన చిన్నారి కుటుంబాన్ని హెూంమంత్రి అనిత ఆదివారం పరామర్శించనున్నారు . అభం శుభం తెలియని చిన్నారికి చాక్లెట్లు ఆశ చూపి దారుణానికి పాల్పడిన నిందితుడిని చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని బాధిత కుటుంబాన్ని కలిసి స్వయంగా ఆమె భరోసా అందించనున్నారు . మృతి చెందిన బాలిక కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 10లక్షల ఎక్స్ గ్రేషియా చెక్ ను అందజేయనున్నారు.

## నిష్పక్షపాతంగా విచారణ జరపాలి: కాకాణి

**-మృతుని కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం**
**- రీ పోస్ట్ మార్టం త్వరగతిన నిర్వహించాలిలి**
**-కూటమి ప్రభుత్వం పై మండిపడ్డ కాకాణిలి**
**- మీడియా సమావేశంలో పాల్గొన్న ఎంపి మద్దిల**



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** ఇటీవల అనుమానస్పద స్థితిలో మృతి చెందిన వైస్సార్సీపీ కార్యకర్త, మండలంలోని చిల్లకూరు పంచాయతీ వడ్డిపాలెం గ్రామానికి చెందిన బండి చెంచయ్య మృతి పట్ల అనేకమైన అనుమానాలు ఉన్నాయని ,అధికారులు చెంచయ్య మృతి పైన నిష్పక్షపాతంగా విచారణ జరపాలని మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని చిల్లకూరు గ్రామం నందు ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నివాసం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ ఎంపి మద్దిల గురుమూర్తి, సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ అనుమానస్పద స్థితిలో మృతి చెందిన బండి చెంచయ్య మృతిపై పోస్టు మార్టం జరిగిన తీరు చూస్తుంటే అనేకమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయారు. బండి చెంచయ్య మృతి పై రీ పోస్టుమార్టం నిర్వహించాలని హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిందన్నారు. హైకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ వైద్యులు అధికారులు చెంచయ్య మృతదేహానికి త్వరగతిన రీ పోస్టుమార్టం నిర్వహించాలని అనంతరం ఆ నివేదికను హైకోర్టుకు సమర్పించాలని వారు తెలిపారు. రాష్ట్రములో గుర్తింపు ఉండే వ్యక్తి,ఒక జిల్లా స్థాయి నాయకులు మాజీ ఎన్.డి.సి.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఇంటిపై జరిగిన దాడిలో ఆయనకు మద్దతుగా నిలిచిన బండి చెంచయ్య దాడి జరిగిన కొద్ది రోజుల్లోనే అతను అనుమాన స్పద స్థితిలో మృతి చెందడం తీవ్ర భాదకర విషయమన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల జరిగితే వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రములో మళ్ళీ ప్రభంజనం సృష్టిస్తుందని, వైయస్సార్సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ఒంటరిగా పోటీ చేసి గెలవడం ఖాయమన్నారు. అనంతరం వారు వడ్డిపాలెం గ్రామానికి విచ్చేసి బండి చెంచయ్య సతీమణి బండి ప్రమీలమ్మ ను పరామర్శించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం మృతుని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, నాయుడుపెట మునిసిపల్ చైర్మన్ కటకం దీపిక, వైస్ ఎంపిపి బెల్లపు వెంకట రాఘవ రెడ్డి,వైసీపీ నాయకులు మద్దాల సోమశేఖర్ రెడ్డి,కామిరెడ్డి రాజా రెడ్డి,సాగి జితేంద్ర, బండి బాలు,కన్నలి బాలాజీ,ఎల్లు మోహన్,అట్ల కృష్ణయ్య,మండల వైస్సార్సీపీ ఎస్.సీ సె.ల్ అధ్యక్షులు చుట్టు గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్ కు సత్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రెండు రోజుల పర్యట నిమిత్తం తిరుపతికి విచ్చేసిన రాష్ట్ర పౌలు సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఘన సత్కారం లభించింది. ఈ మేరకు శనివారం జనసేన రూరల్ మండల అధ్యక్షులు వెంకటేష్ రాయల్ శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు భారీ స్థాయిలో చేపట్టాలని మంత్రి సూచించారు.

## హిందుత్వ పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చిన పాలకమండలి



**- బిజెపి సీనియర్ నాయకులు డా. చిట్టి బాబు కొల్లా**

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా నియమితులైన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గుడిపల్లి భాను ప్రకాష్ రెడ్డిని శనివారం బిజెపి సీనియర్ నాయకులు డా. చిట్టి బాబు కొల్లా కలసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా చిట్టి బాబు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా హిందూ ధర్మ పరిరక్షణ కోసం, టీటీడీ పరిపాలన విధానాల పైన అనేక ఉద్యమాలు చేసిన ఘనత భాను ప్రకాష్ రెడ్డికె దక్కుతుందని. గతంలో బోర్డు మెంబర్ గా వకుళ మాత ఆలయ నిర్మాణానికి, స్విమ్స్, రుయా వైద్యశాలలను టీటీడీ అధీనం లోనికి తీసుకురావడంలో విశేష కృషి చేసిన వ్యక్తి భాను ప్రకాష్ రెడ్డి అని ఇలాంటి హిందుత్వ భావజాలం మెండుగా కలిగిన వ్యక్తికి టిటిడి పాలకమండలి సభ్యులుగా ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి భారతీయ జనతా పార్టీ అధ్యక్షులకు నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు, బ్రహ్మానంద రెడ్డి, సోమశేఖర్ చౌదరి,,పెరుమాళ్ సుబ్బారెడ్డి, హేమ శేఖర్, రెడ్డి మస్తాన్, చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి హత్య పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ.

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం, వడమాలపేట మండలం, ఏ.యం.పురం (అబ్బి కండ్రిక) పంచాయితీ, యానాది కాలనీలో జరిగిన చిన్నారి హత్య తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే చిన్నారి సాన్విక కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముక్కు పచ్చలారని పసికందు ప్రాణాలు తీసిన నిందితుడు సుశాంత్ ను కఠినంగా శిక్షించాలని ఆయన పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి అఘాయిత్యాలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా మానవ మృగాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన తెలియజేశారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎంపీ తెలిపారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి

**పుంగనూరు మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు శనివారం మండల పరిధిలో సింగిరిగుంట , అరవపల్లిగ్రా మంలో మండలాధ్యక్షుడు మాధవరెడ్డి ఆధ్వర్యంలోచేపట్టారుఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం శ్రేణులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి ఒక కుటుంబంలోనూ సభ్యత్వం నమోదు ఉండే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు గతంలో దేశంలో ఏ రాజకీయ పార్టీ ఆలోచన చేయని విధంగా యువ నేత నారా లోకేష్ బాబు కార్యకర్తల ప్రయోజనాల కొరకు ఆలోచన చేసి 100 రూపాయలు చెల్లించి పార్టీసభ్యత్వంతో గతంలోనే కార్యకర్త మరణిస్తే ఆ కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా ఇచ్చి ఆ కుటుంబంలో భరోసా నింపే విధంగా వేలాది మంది కార్యకర్తలకు ప్రయోజనం చేకూరినట్లు చేశారన్నారు . నూతన సభ్యత్వం విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూపాయలు ఐదు లక్షలు ఇస్తారనితెలియజేశారు . పుంగనూరు మండలంలోటిడిపి అభిమానులకు సానుభూతిపరులకు పార్టీ సభ్యత్వ నమోదుపై కార్యకర్తలు అందరూ దృష్టి పెట్టి ఎక్కువ సంఖ్యలో నమోదు చేయించాలని కోరారు .అదేవిధంగా రాష్ట్రంలో నిజాయితీ నిబద్ధత పారదర్శవంతమైనటువంటి ప్రజాస్వామ్యత మైనటువంటి పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధిని అందించేటటువంటి ప్రభుత్వం తెలుగుదేశం చంద్రబాబు నాయకత్వంలో ఉన్న ప్రభుత్వ అని ప్రజలందరికీ తెలియపరచాలని కోరారు. టిడిపి ప్రభుత్వం సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు



# మహిళల అభ్యున్నతికి, సాధికారతకు కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం

## పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పేదల సమస్యలు అర్థం చేసుకున్న మన కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయాలని నిరంతరం కృషి చేస్తున్నారని దీపం - 2 పథకం అమలు ద్వారా పేద మహిళలకు భరోసా కల్పించేలా సంవత్సరానికి 3ఉచిత సిలిండర్లు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక చెన్నారెడ్డి కాలనీ మునిసిపల్ ప్రైమరీ స్కూల్ ఆవరణ నందు ఏర్పాటు చేసిన దీపం 2 కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించుకోడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కూపంలో నెట్టి వేశారని అన్నారు, ముఖ్యమంత్రి పేద మహిళలు కట్టెల పొయ్యితో వంట చేయడం వలన వారికి ఆరోగ్య సమస్యలు ఉత్పన్న మవుతాయనే ఉద్దేశ్యంతో వారికి ఉచితంగా సంవత్స రానికి మూడు గ్యాస్ సిలిండర్లు దీపం 2 పథకం కింద లబ్ధి చేకూరుస్తున్నారని తెలిపారు. గతంలోనే 2014-19 సం.లో కూడా దీపం పథకం కింద పేద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరిగిందని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం దీపావళి పండుగ కానుకగా దీపం-2 పథకాన్ని నిన్న ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా నుండి ప్రారంభించారని, ఆ కార్యక్ర మంలో పాల్గొన్న మహిళలు ఈ పథకం పట్ల ఎంతో హర్షం వ్యక్తం చేశారని అన్నారు. మన రాష్ట్రంలో కోటి యాభై లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఉన్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనంత ఎక్కువగా పెంచిన పెన్షన్లు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ కార్యక్రమం కింద అందిస్తున్నామని, ఎన్ని కలలో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ అమలులో భాగంగా అన్నీ ప్రణాళికా బద్ధంగా చేపడుతున్నామని, విపక్షాలు చేస్తున్న ఆరోపణలు తిప్పి కొట్టాలని సూచిం చారు. యాక్టివ్ గ్యాస్ కనెక్షన్ కలిగి మరియు తెల్ల రేషన్ కార్డు కలిగి ఆధార్ ఉన్న ప్రతి ఒక్క వినియోగదారులు ప్రభుత్వం వారు ప్రకటించిన మూడు ఉచిత సిలిండర్ల పథకానికి అర్హులని సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంలో భాగంగా దీపం-2 పథకంలో ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం పేద ప్రజలకు అందించనున్నదని, ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకొనే లబ్ధి దారులకు సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము వారి వ్యక్తిగత ఖాతాలకు 24 గం.ల నుండి 48 గంటల్లో జమకానున్నదన్నారు. ఈ పథకం కింద 2024-25 సంబంధించి మొదటి ఉచిత గ్యాస్ పొందేందుకు మార్చి 31, 2025 వరకు లబ్ధిదారులు నమోదు చేసుకోవచ్చని, ఆందోళన చెంద వలసిన అవసరం లేద న్నారు. రెండవది వచ్చే ఏడాది ఏప్రిల్ నుండి జూలై లోపు బుకింగ్ చేసుకోవాలని, మూడవది ఆగస్టు1 నుండి నవంబర్ 31 లోపు పొందాలని, వెరసి మొత్తం సంవత్స రానికి మూడు సిలిండ ర్లు ఉచితంగా అంది స్తోందని అన్నారు. దీపం -2 పథకం పేద మహిళలకు వరంగా అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారని అన్నారు. మహిళల ఆరోగ్య పరిస్థితిని మార్చేందుకు, మహిళల జీవితాల్లో వెలుగులు నింపేం దుకు దీపం పథకాన్ని తీసు కొచ్చాం అని తెలిపారు.

జెసి శుభం బన్సల్ మాట్లాడుతూ నిన్నటి రోజున ముఖ్యమంత్రి దీపం 2.ఓ పథకం పథకాన్ని పేదలకు అండగా నిలుస్తూ ప్రారంభిం చారని, సిఎం, పౌర సరఫరా ల శాఖ మంత్రికి మనస్ఫూర్తి గా ధన్యవాదాలు తెలుపుతు న్నానని తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు ఈ- కేవైసి ఇబ్బందులు ఉంటే వాటిని త్వరిత గతిన పరిష్కరించి అర్హులైన అందరికీ దీపం 2 పథకం లబ్ధి చేకూరేలా చూడాలని సూచించారు.

తిరుపతి మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ దీపం పథకం పేద మహిళలకు ఒక వరం అని పేర్కొన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 930 పాట్ హోల్స్ గుర్తించి వాటికి మరమ్మత్తులు చేపట్టే కార్యక్రమం నేటి నుండి ప్రారంభం అయిందని అన్నారు. అనంతరం మంత్రి అధికారులతో కలిసి లబ్ధిదారులకు దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. సదరు వార్డు నందు రోడ్డు పై గుంతలు పూడ్చే కార్యక్రమంలో మంత్రి మునిసిపల్ అధికారులతో జెసి తదితరులతో కలిసి పాల్గొని పట్టణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్, ఆర్టీఓ తిరుపతి రాంమోహన్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ తుడా ఛైర్మన్ నరసింహ యాదవ్, తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# చిన్నారి హత్యపై చిత్తూరు ఎంపీ దిగ్భ్రాంతి

## సాత్విక కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన చేసిన దగ్గుమళ్ళ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం, వడమాలపేట మండలం, ఏ.యం.పురం (అబ్బి కండ్రిక) పంచాయితీ, యానాది కాలనీలో జరిగిన చిన్నారి హత్య తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే చిన్నారి సాత్విక కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముక్కు పచ్చలారని పసికందు ప్రాణాలు తీసిన నిందితుడు సుశాంత్ ను కఠినంగా శిక్షించాలని ఆయన పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి అఘాయిత్యాలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా మానవ మృగాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన తెలియజేశారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.

# టీటీడీ బోర్డు మెంబర్ శాంతారామ్‌ను సన్మానించిన టీడీపీ నేతలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో టీటీడీ బోర్డు మెంబర్ గా ఎన్నికైన శాంతారామ్ ను ఆయన నివాసంలో శాంతిపురం మండల టీడీపీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నేతలు మాట్లాడుతూ తిరుమల తిరుపతి కలియుగ శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిదిలో సేవ చేయడానికి శాంతారామ్ కు అదృష్టవంతం అని వారు అన్నారు. తెలుగు దేశం పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని ఎలాంటి సందేహం లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శాంతిపురం మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథ, పార్టీ జనరల్ పివి నాగరాజు జగన్నాథ్ బాబు నాగరాజు వినోద్ రమేష్ నారాయణస్వామి శివ పాల్గొన్నారు.



# మానవ మృగాన్ని శిక్షించండి : ఎస్ఎఫ్ఐ, సిఐటియు , ఐద్వ నాయకుల డిమాండ్

**నగరి, మేజర్‌న్యూస్:** వడమాల పేట మండలం ఏ ఎం పురం అబ్బి కండ్రిగ గ్రామపంచాయతీ యానాది కాలనీలో జరిగిన ఘోరాన్ని అందరూ ఖండించాలని, మూడున్నర సంవత్సరాల చిన్న బాలికపై సుశాంత్ అనే యువకుడు లైంగికంగా అనుభవించి చంపేసి పాతి పెట్టిన వైనం అత్యంత అరాచకం అయినది. అనాది కాలము నుండి ఎస్టి ఎస్సిలపైదారుణాలు హత్యలు కొత్తకాదు. గత ప్రభుత్వ హయాం లో ఎస్సీకి చెందిన డాక్టర్ సుధాకర్ను ఎలా చేసింది అందరికీ తెలుసు.



ఒక ఎమ్మెల్సీ దళితన్ని చంపి తన డిక్కీలో వేసుకుని వచ్చి వారి ఇంటి వద్ద పడేసిన సంఘటనలు చూసాము. పెనుమూరు లో ఒక దళిత డాక్టర్ను పాలకులు వేధించిన విషయము మనకందరికీ తెలిసిందే. ప్రభుత్వం మారినా ఎస్టీ ఎస్సీలపై అరాచకాలు మానలేదు. ఈ దుర్మార్గాలను పార్టీలు కతీతంగా అందరూ ఖండిస్తూ నిరసనలు తెలియజేయాల్సిందిగా ప్రజ సంఘాలు పిలుపునిచ్చా యి. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు పుత్తూరు పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బాధిత కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని వారి కుటుంబంలో ఇద్దరికీ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగాలు కల్పించవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్ రవి సీఐటీయూ నాయకులు వెంకటేష్ ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వినోద్ నరేంద్ర హర్షద్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడ్ని బండరాయితో హతమార్చాడు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ప్రాణ హితుడే యముడై స్నేహితుడ్ని బండరాయితో మోది హతమార్చిన విషాదకర ఘటన శుక్రవారం రాత్రి తొట్టంబేడు మండలం శివనాథపురం గ్రామంలో చోటు చేసుకుంది. తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్య కథనం మేరకు శివనాథపురం గ్రామానికి చెందిన నాగరాజు(28), రాజేష్ లు ప్రాణ స్నేహితులు. ఇద్దరూ సెంట్రింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో నాగరాజు తాగుడుకు బానిస కావడంతో భార్యతో తరచూ గొడవలు జరిగేవి. శుక్రవారం రాత్రి కూడా తాగి వచ్చిన నాగరాజుతో భార్య యధావిధిగా గొడవపడింది. అయితే నాగరాజుతో పాటు ఇంటికి వచ్చిన మిత్రుడు రాజేష్ భార్య, భర్తల మధ్య గొడవను సర్దిపెట్టే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో రాజేష్ పట్ల నాగరాజు దురుసుగా ప్రవర్తించడంతో వివాదం ముదిరింది. ఈ క్రమంలో పక్కనే ఉన్న బండరాయితో నాగరాజు తలపై రాజేష్ బలంగా మోదడంతో అక్కడే కుప్పకూలి నెత్తుటి మడుగులో ప్రాణాలు విడిచాడు. నాగరాజు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రాజేష్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టామనీ, త్వరలోనే పట్టుకుంటా మని అన్నారు. కాగా నాగరాజు హత్య వివాహేతర సంబంధం వల్ల ఏమైనా జరిగిందా! అన్న కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

